నేటినిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 26-4-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి:29 సంచిక: 197 పేజీలు:6 వెల: రూ.1/-

శ్రీవారిని దర్శించుకున్న 1008 మంది అనాథలు, అంధులు

తిరుపతి, ఏప్రిల్ 25:తిరుమలలో శ్రీవారి దర్శనంతో వందలాది మంది అనాథలు, అంధులు, దివ్యాంగులు పులకించిపోయారు. చెన్నై స్థానిక సలహా మండలి అధ్యక్షులు శేఖర్ రెడ్డి చొరవతో రాజస్థాన్ యూత్ అసోసియేషన్, చెన్నై ఫుడ్ బ్యాంకు ఆధ్వర్యంలో 1008 మంది అనాథలు, అంధులు, దివ్యాంగులు మంగళవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాధం, వీజీవో బాలిరెడ్డి కలిసి వృద్ధులు, దివ్యాంగుల క్యూలైన్ ద్వారా వీరికి దర్శన ఏర్పాట్లు చేశారు.

శ్రీవారిని దర్శించుకున్న వారిలో 160 మంది అంధులు, 100 మంది దివ్యాంగులు, 108 మంది వృద్ధులు, 50 మంది మానసిక వికలాంగులు, అనాథలు కలిపి మొత్తం 1,008 మంది ఉన్నారు. వీరిలో ఐదేళ్ల చిన్నారుల నుంచి 70 ఏళ్ల వృద్ధుల వరకు ఉన్నారు. వీరిలో ఎక్కువమంది మొదటిసారి శ్రీవారిని దర్శించుకున్న వారే కావడం విశేషం.

శ్రీవారి దర్శనంతో వీరి ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. తమ మనోనేత్రంతో స్వామివారిని దర్శించుకున్నామని పలువురు అంధులు సంతోషం వ్యక్తం చేశారు. స్వామి వారి దర్శనం కల్పించినందుకు నిర్వాహకులకు, టీటీడీకి కృతజ్ఞతలు తెలియజేశారు. దర్శనానంతరం అనాథలు, అంధులు, దివ్యాంగులు తరిగొండ వెంగమాంబ కాంప్లెక్స్ లో అన్నప్రసాదాలు స్వీకరించారు.

తలుపులు తెరుచుకున్న కేదార్‌నాథ్ దేవాలయం

ఉత్తరాఖండ్ ఏప్రిల్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: మంచుతుపాన్ తగ్గడంతో కేదార్‌నాథ్ దేవాలయం భక్తుల సందర్శన కోసం మంగళవారం తలుపులు తెరిచారు మంగళవారం ఉదయం 6.20 గంటలకు కేదార్‌నాథ్ ధామ్ తలుపులు భక్తుల కోసం తెరిచామని శ్రీ బద్రీనాథ్ కేదార్ నాథ్ ఆలయ కమిటీ ఛైర్మన్ చెప్పారు. కేదార్‌నాథ్ ధామ్ పోర్టల్‌ను ఆలయ ప్రధాన పూజారి జగద్గురు రావల్ భీమా శంకర్ లింగ్ శివాచార్య ప్రారంభించారు.ఆలయాన్ని 35 క్వింటాళ్ల పూలతో అలంకరించారు. బాబా కేదార్ పంచముఖి చల్ విగ్రహ డోలీ కూడా సోమవారం ధామ్‌కు చేరుకుంది.కేదార్‌నాథ్‌లో అడపాదడపా మంచు కురుస్తున్న దృష్ట్యా యాత్రను ప్రారంభించే ముందు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించాలని కోరారు.యాత్రికుల ఏర్పాట్లపై సమీక్షించేందుకు ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కూడా సాయంత్రం గుప్తకాశీ చేరుకున్నారు. రాష్ట్రంలో చార్ ధామ్ యాత్రకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని, భగవంతుని దయ వల్ల గతేడాది కంటే ఈ ఏడాది యాత్రకు భక్తులు అధికంగా వస్తారని సీఎం సింగ్ తెలిపారు.యాత్రికుల రక్షణ కోసం పెద్ద ఎత్తున భద్రతా సిబ్బందిని మోహరించారు.

తీన్మార్ మల్లన్న పార్టీ పెట్టడాన్ని స్వాగతిస్తున్నాం

–బీసీ విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్

హైదరాబాద్ ఏప్రిల్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); ప్రజాగొంతుక తీన్మార్ మల్లన్న పార్టీ పెట్టడాన్ని స్వాగతిస్తున్నట్లు బీసీ విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మల్లన్న ఇంటి వద్ద ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మోదీరాందేవ్ మాట్లాడుతూ 'క్యు న్యూస్' ద్వారా అనేక విషయాలు వెలుగులోకి చేస్తూ జనాలను సంఘటితం చేస్తున్న తీన్మార్ మల్లన్న పై కేసులు పెట్టి వేధించడం సరికాదన్నారు. దీనిని బీసీ విద్యార్థి సంఘం ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణలో ప్రశ్నించడం ఆష్టనిస్తాను కన్నా అధ్వాసంగా మారిందన్నారు. బహుజనవాదం ముందుకు పోవాలంటే పేద ప్రజలకు న్యాయం జరగాలంటే మల్లన్న పార్టీ పెట్టడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమం లో బీసీ స్టూడెంట్ వింగ్ గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ మణికంఠ గౌడ్, బిజెపి మేడ్చల్ కార్యవర్గ సభ్యుడు చంద్రశేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రోజుకు 12 గంటలా?, లేక 8 గంటలా అనేది కార్మికులు నిర్ణయించుకోవాలి

– తెలంగాణ, పుదుచ్చేరి రాష్ట్రాల గవర్నర్ డాక్టర్ తమిళిసై

అడయార్(చెన్నై): కార్మికుల పని సమయాన్ని 12గంటలకు పెంచుతూ డీఎంకే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనూహ్య మద్దతు లభించింది. డీఎంకే మిత్రపక్షాలు సైతం ఈ నిర్ణయాన్ని తప్పుబడుతుండగా, తెలంగాణ, పుదుచ్చేరి రాష్ట్రాల గవర్నర్ డాక్టర్ తమిళిసైమాత్రం స్టాలిన్ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించడం విశేషం. సోమవారం మదురై మీనాక్షి అమ్మవారిని దర్శించుకున్న తమిళిసై మీడియతో మాట్లాడుతూ.. రోజుకు 12 గంటలా?, లేక 8 గంటలు పనిచేయాలా అనే విషయాన్ని కార్మికుడు నిర్ణయించుకోవాలన్నారు. ఈ చట్టంపై ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికుల వద్ద అధ్యయనం చేశారన్నారు. ఇందులో అధిక సమయం పని చేసి, అధిక సమయం విశ్రాంతినివ్వడం వల్ల ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని తేలిందన్నారు. ఇక్కడ పని గంటలు మాత్రమే పెంచారని, కార్మికుడిపై అధిక భారాన్ని మోపలేదన్నారు. ఈ చట్టాన్ని ఇప్పటికే కర్ణాటక, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. ఈ చట్టాన్ని రాజకీయం చేయరాదని సూచించారు. తాను ఒక గవర్నర్‌గా ఉన్నందున, రాజకీయాల్లోకి లాగవద్దని విజ్ఞప్తి చేశారు. అన్నాడీఎంకే – బీజేపీ కూటమి గురించి తనకేమీ తెలియదన్నారు. తాను రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలిగా ఉన్న సమయంలో ఇతర రాజకీయ పార్టీల నేతల వద్ద తనకు మంచిపేరు, గౌరవం ఉండేదని తమిళిసై గుర్తు చేసుకున్నారు.

బీఆర్ఎస్ పథకాలు దేశమంతటా అమలు : స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి

కామారెడ్డి, ఏప్రిల్ 25: (నేటినిజం ప్రతినిధి): దేశంలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తెలంగాణ పథకాలు దేశమంతటా అమలవుతాయని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాన్సువాడ పట్టణంలో ఏర్పాటు చేసిన పార్టీ ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

అభివృద్ధి, సంక్షేమరంగాలు ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని, ఈ రెండింటిని కూడా తెలంగాణ ప్రభుత్వం సమానంగా ముందుకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు. తెలంగాణ అమలు చేస్తున్న పథకాలు తమకు కావాలని పక్కనున్న రాష్ట్ర ప్రజలు అడుగుతున్నారని, లేకపోతే తమ ప్రాంతాలను తెలంగాణ రాష్ట్రంలో కలపాలని డిమాండ్ చేస్తున్నారని వెల్లడించారు. దేశంలోని ఇతర రాష్ట్రాల ప్రజలు బీఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ఆయన తెలిపారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో 2014 తరువాత బాన్సువాడనియోజకవర్గానికి పదివేల కోట్ల రూపాయల నిధులు ఖర్చుచేశామని వెల్లడించారు. మిషన్ కాకతీయ , నిజాంసాగర్ ప్రాజెక్టు కింద సాగునీటి రంగానికి వెయ్యికోట్లు ఖర్చు చేశామన్నారు.

కొంతమంది నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూడలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. వారి కోసం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పై బాన్సువాడ పట్టణంలో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తానని ఆయన వెల్లడించారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి , పోచారం సురేందర్ రెడ్డి, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు డి. అంజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నేటి కందం– నేటికి అందం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

తుం॥ సాధనలతో- నవపథ పరి
ఖిన్నలతో పెటుసంపు సుమనస్సులతో
బాధాయుడమగ శెలగేడి
"మేథా సంపత్తి దినము"-మే బనాసంగన

ఏప్రిల్ 26 ప్రపంచ మేథో సంపత్తి దినం
World Malaria Dayt (or) World TB Day

–రాధశ్రీ
సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

తెలంగాణలో మూడోసారి కెసిఆర్ ప్రభుత్వమే - మంత్రి సింగిరెడ్డి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 25:తెలంగాణలో మూడోసారి కూడా కేసీఆర్ ప్రభుత్వం రావడం ఖాయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి లక్ష్మీప్రసన్న గార్డెన్ లో బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి ప్రతినిధుల సమావేశంలో పార్టీ జెండాను ఎగురవేసి, అమరవీరుల స్తూపానికి నివాళులు అర్పించి, ప్రతినిధులను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. 2024 పార్లమెంటు ఎన్నికలు ఈ దేశ భవిష్యత్ కు పరీక్ష అని అన్నారు. దేశం తిరోగమనం వైపు వెళ్లాలా ? అధునిక ప్రపంచంతో పోటీ పడి పురోగమనం వైపు వెళ్లాలా అన్నది మన ముందున్న ప్రశ్న అని అన్నారు. బీజేపీ ప్రభుత్వాల్లో అభివృద్ధి శూన్యమని చెప్పారు. 9 ఏళ్లలో జరిగిన తెలంగాణ అభివృద్ధి ఇతర రాష్ట్రాల్లో లేదన్నారు. తెలంగాణ అభివృద్ధిని కేసీఆర్ ఇతర రాష్ట్రాల ముందు పెట్టారన్నారు. తెలంగాణలో మూడోసారి వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణ ఆత్మలేని పార్టీలు ఇక్కడ ప్రతిపక్షాలుగా ఉన్నాయనీ విమర్శించారు. మహారాష్ట్ర లో కేసీఆర్ ఔరంగాబాద్ పర్యటన భారీగా విజయవంతమయ్యిందనీ తెలిపారు. అక్కడ స్థానిక ఎన్నికలలో విజయం బీఆర్ఎస్ పార్టీదేనని అన్నారు.రాష్ట్రానికి వచ్చిన అమిత్ షా ఆ రిజర్వేషన్ తీసేస్తాం, ఇది చేస్తాం, అది చేస్తాం అన్నారు. మహారాష్ట్రలో కేసీఆర్ మాట్లాడుతూ ఎన్నికలలో బీఆర్ఎస్ ను గెలిపిస్తే ఐదేళ్లలో ఇంటింటికి తాగునీరిస్తాం అని చెప్పారు. కేసీఆర్ అభివృద్ధి గురించి మాట్లాడితే .. బీజేపీ నేతలు జైళ్లు, కేసులు, నిర్బంధాల గురించి మాట్లాడతారనీ ఎద్దేవ చేశారు. రాజకీయాల్లో అవకాశం ఇస్తే ఏంచేస్తారో మాట్లాడకుండా ఆరోపణలు, అబద్దాలతో నిందలు వేస్తున్నారనీ అన్నారు.ఇచ్చిన అవకాశంతో చేసిన అభివృద్ధిని ముందుపెట్టి ప్రజల ఆశీస్సులు కోరదామని పిలుపునిచ్చారు

.గతంలో దశాబ్దాల పాటు పాలించిన వారు ప్రజల జీవితాలలో మార్పు కోసం చేసిన కృషి ఎంత ? ఈ 9 ఏళ్లలో వచ్చిన మార్పు ఎంత ? ప్రజలలో చర్చ పెట్టి ఒప్పించాలన్నారు. ప్రజల ఆలోచనలను మనం అందుకోవాలి ..వారి వేగాన్ని మనం అందుకోవాలనీ సూచించారు.కేటీఆర్ చేతుల మీదుగా త్వరలో బైపాస్ రహదారికి శంకుస్థాపన, సమీకృత మార్కెట్, టౌన్ హాల్, ఎస్సీ కార్యాలయాలను ప్రారంభింపజేస్తామనీ, అనంతరం భారీ బహిరంగసభ నిర్వహిస్తామని అన్నారు.ప్రజాక్షేత్రంలో ప్రజల కదలికలే నాయకుల ప్రతిభకు గీటు రాయనీ అన్నారు. మూడేళ్లలో కట్టిన కాళేశ్వరం ఎత్తిపోతల దేశ, విదేశీ ఇంజనీరింగ్ నిపుణుల ప్రశంసలు అందుకుంటున్నదనీ అన్నారు.విమర్శలకు ప్రజల తీర్పుతోనే సమాధానం చెప్పాలన్నారు.ప్రజలు బీఆర్ఎస్ వెంట ఉన్నారు .. వారి మద్దతు మనకు ఉంటుందనీ అన్నారు.

రాగల మూడు రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

హైదరాబాద్ ఏప్రిల్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);రాష్ట్రంలో రాగల మూడు రోజులు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలుల వడగళ్ల వాన కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఆరెంజ్, పలు జిల్లా ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. రాష్ట్రంలో రాగల మూడు రోజులు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలుల వడగళ్ల వాన కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఆరెంజ్, పలు జిల్లా ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బుధవారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సిద్ధిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది.పలుచోట్ల వడగళ్లవాన కురిసే అవకాశం ఉందని పేర్కొంది. బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో, గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, రంగారెడ్డి వడగళ్ల వానలు కురుస్తాయని, మిగతా జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది.

హీట్‌వేవ్స్ నుంచి ఉపశమనం

మరో వైపు భారత వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. రాగల ఆ రోజులు చాలా ప్రాంతాల్లో హీట్‌వేవ్ పరిస్థితుల నుంచి ఉపశమనం కలుగుతుందని చెప్పింది. వారం రోజుల పాటు హీట్‌వేవ్ పరిస్థితులు ఉండబోవని, గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో గణనీయమైన మార్పులు ఉండవని స్పష్టం చేసింది. వెస్టర్న్ డిస్టబెన్స్ ఈశాన్య రాజస్థాన్, సెంట్రల్ మధ్యప్రదేశ్, తమిళనాడులోని దక్షిణ ప్రాంతాలపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. సాధారణంగా హీట్‌వేవ్ పరిస్థితులు మార్చి జూన్ వరకు సంభవిస్తాయి. అరుదైన సందర్భాల్లో జులై వరకు కొనసాగుతాయని వాతావరణ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. ఈ నెల 26, 27న కేరళలో , 27న తెలంగాణ, అరుణాచల్‌ప్రదేశ్, అసోం, మేఘాలయలో 28న భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది.

ఖతర్ వెళ్లాల్సిన విమానంలో హఠాత్తుగా తలెత్తిన సాంకేతికలోపం

–రన్ వే పై కదులుతూ కొంత దూరం వెళ్లి హఠాత్తుగా ఆగిపోయిన విమానం

– అప్రమత్తమైన విమాన సిబ్బంది.. 324 మంది ప్రయాణికులు సురక్షితం

ప్యారీస్(చెన్నై) ఏప్రిల్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: చెన్నై నుంచి ఖతర్ వెళ్లాల్సిన విమానంలో హఠాత్తుగా తలెత్తిన సాంకేతికలోపాన్ని వెంటనే గుర్తించినందువల్ల 336 మంది ప్రయాణికులు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు.

చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఖతర్ దేశ రాజధాని దోహా వెళ్లాల్సిన ఖతర్ ఎయిర్ లైన్స్ ప్రయాణికుల విమానం సోమవారం తెల్లవారుజామున 4 గంటలకు బయల్దేరేందుకు సిద్ధంగా ఉంది. ఈ విమానంలో 324 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది ఉన్నారు. ఆ విమానం రన్ వే పై కదులుతూ కొంత దూరం వెళ్లి హఠాత్తుగా ఆగిపోయింది. వెంటనే అప్రమత్తమైన విమాన సిబ్బంది విమానం ఇంజన్‌లో లోపం ఉన్నట్లు గుర్తించా రు. ఈ ఘటనపై విమానాశ్రయ కంట్రోల్ రూంకు సమాచారం అందజేశారు. అనంతరం ఆగిపోయిన విమానాన్ని రికవరీ వాహనం ద్వారా బయల్దేరి న స్థలానికే తీసుకెళ్లి నిలిపారు. విమానం టేకాఫ్?కు ముందే సాంకేతిక లోపాన్ని గుర్తించిన కారణంగా 336 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారని, ఈ ఘటనపై విచారణ జరుపుతున్నట్లు అధికారులు తెలిపారు.

అవినాశ్‌రెడ్డి ముందస్తు బెయిల్ విచారణ బుధవారానికి వాయిదా

- హైకోర్టు తీరు ఏమాత్రం బాగాలేదని సీజేఐ ధర్మాసనం అసంతృప్తి

హైదరాబాద్ ఏప్రిల్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: వైఎస్ వివేకా హత్య కేసులో అవినాశ్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ రేపటికి (బుధవారానికి) వాయిదా పడింది. వాదనలు బుధవారం వింటామని తెలంగాణ హైకోర్టు తెలిపింది. ఇక ఇదే కేసులో.. ఏ-1గా ఉన్న ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఎర్ర గంగిరెడ్డి సాక్షులను ప్రభావితం చేస్తున్నారని సీబీఐ వాదించింది. బెయిల్ రద్దుకు బలమైన కారణాలేమీ లేవని ఎర్ర గంగిరెడ్డి తరపు న్యాయవాది వాదించారు. గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలన్న సీబీఐ పిటిషన్‌పై విచారణ బుధవారానికి వాయిదా పడింది.ఇదిలా ఉండగా.. అవినాశ్‌రెడ్డి కేసులో సుప్రీంకోర్టు ఆర్డర్ విడుదల చేసింది. మొత్తం 11 పేజీలతో సీజేఐ ధర్మాసనం సుదీర్ఘమైన ఆర్డర్ ఇచ్చింది. అవినాశ్‌రెడ్డికి మధ్యంతర బెయిల్ మంజూరుపై, తెలంగాణ హైకోర్టు వైఖరిపై సీజేఐ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. దర్యాప్తు దశలో హైకోర్టు జోక్యం అవాంఛనీయమని సుప్రీం అభిప్రాయపడింది. సీబీఐ దర్యాప్తును నీరుగార్చేలా హైకోర్టు ఉత్తర్వులున్నాయని, హైకోర్టు తీరు ఏమాత్రం బాగాలేదని సీజేఐ ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. నేర చట్టాలను తిరగరాసే విధంగా హైకోర్టు ఉత్తర్వులు ఉండటం శోచనీయమని సీజేఐ ఆ ఆర్డర్ కాపీలో పేర్కొంది. సీబీఐ అఫిడవిట్ లోని అంశాలను తప్పుగా అన్వయించుకుని హైకోర్టు అసాధారణమైన ఉత్తర్వులు జారీ చేసిందని సుప్రీంకోర్టు అభిప్రాయపడటం గమనార్హం.

సీఎం జగన్మోహన్‌రెడ్డి చిన్నాన్న, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సహ నిందితుడైన కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డిని అరెస్టు నుంచి కాపాడేందుకు సుప్రీంకోర్టు నిరాకరించిన సంగతి తెలిసిందే. ముందస్తు బెయిల్ మంజూరు చేయడంతో పాటు లిఖితపూర్వక ప్రశ్నావళితో అవినాశ్‌రెడ్డిని విచారించాలన్న తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను అత్యున్నత ధర్మాసనం పూర్తిగా కొట్టివేసింది. హైకోర్టు ఆదేశాలపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహతో కూడిన ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. 'హైకోర్టు ఉత్తర్వుల్లో పరిణతి లేదు. తొలుత ముందస్తు బెయిలు.. ఆ తర్వాత ప్రశ్నావళి ఇచ్చి నిందితుడిని ప్రశ్నించాలనడం! ఇకపై ఇలాగే చేయాలని నిందితులంతా అడిగితే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోండి. కేసు దర్యాప్తునకు ఇలాంటి మార్గదర్శకాలు పాటించాలా? అలాగైతే సీబీఐని మూసేసుకోవడమే మంచిది' అని పేర్కొంది.

దర్యాప్తు పూర్తి చేయడానికి సీబీఐకిచ్చిన గడువును పొడిగించాలని సునీతారెడ్డి తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. లూథ్రా విజ్ఞప్తి చేయగా.. అవినాశ్‌రెడ్డి తరఫు సీనియర్ న్యాయవాది రంజిత్‌కుమార్ వ్యతిరేకించారు. ఈ నెల 30లోగా దర్యాప్తును పూర్తి చేస్తామని సీబీఐ తరఫున గతంలో అదనపు సొలిసిటర్ జనరల్ కోర్టుకు హామీ ఇచ్చారని, అందువల్లే కోర్టు ఆ గడువు విధించిందని గుర్తు చేశారు. పైగా గడువు పొడిగించాలని సునీతారెడ్డి ఎలా కోరతారని ప్రశ్నించారు. అయితే గడువు పొడిగించాలని సొలిసిటర్ జనరల్ కూడా అభ్యర్థించడంతో ధర్మాసనం అంగీకరించింది. జూన్ 30 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించింది.

ఇక 10 వ తరగతికు పబ్లిక్ పరీక్షలు ఉండవు

ఇకపై కొత్త విద్యా విధానానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది

36 ఏళ్ల తర్వాత అమల్లోకి వస్తోన్న కొత్త విద్యా విధానం

న్యూ డిల్లీ ఏప్రిల్ 25 : కొత్త విద్యా విధానం 2023కి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొత్త విద్యా విధానంలోని అతి ముఖ్యమైన ప్రతిపాదనలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన కొత్త విధానం ప్రకారం–

ఐదు సంవత్సరాల ప్రాథమిక విద్య

1. నర్సరీ @ 4 సంవత్సరాలు
2. Jr KG @ 5 సంవత్సరాలు
3. Sr KG @ 6 సంవత్సరాలు
4. స్టడీ 1వ @ 7 సంవత్సరాలు
5. Std 2nd @ 8 సంవత్సరాలు

మూడు సంవత్సరాల ప్రిపరేటరీ

6. 3వ తరగతి @ 9 సంవత్సరాలు
7. 4వ తరగతి @10 సంవత్సరాలు
8. 5వ తరగతి @11 సంవత్సరాలు

మూడు సంవత్సరాలు మిడిల్

9. 6వ తరగతి @ 12 సంవత్సరాలు
10. 7వ తరగతి @ 13 సంవత్సరాలు
11. 8వ తరగతి @ 14 సంవత్సరాలు

నాలుగేళ్ల సెకండరీ

12. 9వ తరగతి @ 15 సంవత్సరాలు
13. Std SSC @ 16 సంవత్సరాలు
14. Std FYJC @17ఇయర్స్
15. SYJC @18ఇయర్స్

ప్రత్యేక లక్షణాలు:

@బోర్డు పరీక్ష 12వ తరగతిలో మాత్రమే జరుగుతుంది

ఎంఫిల్ డిగ్రీ రద్దు చేయబడుతుంది 4 సంవత్సరాలు

–10వ బోర్డు పరీక్షలు లేవు

–5వ తరగతి వరకు విద్యార్థులకు మాతృభాష, స్థానిక భాష మరియు జాతీయ భాషలలో మాత్రమే బోధించబడుతుంది. మిగిలిన సబ్జెక్టు ఇంగ్లిష్ అయినా సబ్జెక్టుగా బోధిస్తారు.

–ఇంతకుముందు 10వ బోర్డ్ పరీక్షకు హాజరు కావడం తప్పనిసరి, అది ఇప్పుడు రద్దు చేయబడుతుంది.

–9వ తరగతి నుండి 12వ తరగతి వరకు సెమిస్టర్ వారీగా పరీక్ష జరుగుతుంది. పాఠశాల విద్య 5+3+3+4 ఫార్ములా కింద బోధించబడుతుంది.

–కళాశాల డిగ్రీ 3 మరియు 4 సంవత్సరాలు ఉంటుంది. అంటే గ్రాడ్యుయేషన్ మొదటి సంవత్సరంలో సర్టిఫికేట్, రెండవ సంవత్సరంలో డిప్లొమా, మూడవ సంవత్సరంలో డిగ్రీ.

–ఉన్నత విద్యను అభ్యసించకూడదనుకునే విద్యార్థులకు 3 సంవత్సరాల డిగ్రీ. మరోవైపు, ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులు 4 సంవత్సరాల డిగ్రీ కోర్సును అభ్యసించవలసి ఉంటుంది. 4 సంవత్సరాల డిగ్రీ చదివిన విద్యార్థులు ఒక సంవత్సరంలో ఓం చేయగలుగుతారు.

–MA విద్యార్థులు ఇప్పుడు నేరుగా PhD చేయగలుగుతారు.

–విద్యార్థులు మధ్యలో ఇతర కోర్సులు చేయగలుగుతారు. ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి 2035 నాటికి 50 శాతం ఉంటుంది. మరోవైపు, కొత్త విద్యా విధానం ప్రకారం, ఒక విద్యార్థి ఒక కోర్సు మధ్యలో మరో కోర్సు చేయాలనుకుంటే, అతను ఒక కోర్సు తీసుకున్న తర్వాత రెండో కోర్సు చేయవచ్చు. పరిమిత సమయం వరకు మొదటి కోర్సు నుండి విరామం.

–ఉన్నత విద్యలో అనేక ఇతర సంస్కరణలు కూడా ప్రతిపాదించబడ్డాయి. సంస్కరణల్లో గ్రేడెడ్ అకడమిక్, అడ్మినిస్ట్రేటివ్ మరియు ఫైనాన్షియల్ అటానమీ మొదలైనవి ఉన్నాయి. ఇది కాకుండా, ప్రాంతీయ భాషలలో ఇ-కోర్సులు ప్రారంభించబడతాయి. వర్చువల్ ల్యాబ్‌లను అభివృద్ధి చేస్తారు.

–నేషనల్ ఎడ్యుకేషనల్ సైంటిఫిక్ ఫోరమ్ (NETF) ప్రారంభించబడుతుంది. దేశంలో ఇప్పటి వరకు 45 వేల కాలేజీలు ఉన్నాయి.

–అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, డీమ్డ్ సంస్థలకు ఏకరూప నియమాలు ఉంటాయి.

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ

సౌజన్యంతో

కవన కిరణాలు

తెలుగు సాహితీ సమాఖ్య

సెల్: 90044 28159

ఆధ్వర్యంలో

కవన కిరణాలు మూడవ కవితా సంకలనం,

పి.పద్మావతి గారి 'అమృత ధారలు', 'దివిటీలు', 'జినేకా నామ్ జందగీ' (హిందీ)

మరియు

ఎం.వి.ఉమాదేవి గారి 'వనజ శతకం'

పుస్తకాల ఆవిష్కరణ

తేది : 29-04-2023 శనివారం, ఉ॥ 9.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు

వేదిక : రవీంద్రభారతి సమావేశ మందిరం, హైదరాబాద్.

ముఖ్య అతిథి, ఆవిష్కర్త & పురస్కార ప్రదాత

డా॥ కె.వి.రమణా చారి గారు

ఐ.ఎ.ఎస్. (రి) తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు

సభాధ్యక్షులు

శ్రీ శివ మంచాల గారు, వ్యవస్థాపక అధ్యక్షులు

గౌరవ అతిథి

శ్రీ బైస దేవదాసు గారు

నేటినిజం పత్రిక సంపాదకులు

విశిష్ట అతిథి

శ్రీ దేవానంద్ నాగెల్ల గారు

బహుజన సాహిత్య అకాడమి మహారాష్ట్ర శాఖ

మేధో సంపత్తికి ఊతం ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలు మాత్రమే...!

(26 ఏప్రిల్ 'ప్రపంచ మేధో సంపత్తి దినం' సందర్భంగా)

చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలు (స్మాల్ అండ్ మీడియమ్ సైజ్డ్ ఎంటర్‌ప్రైజెస్, యస్‌యంఈలు) లాభాల బాటలో సాగడానికి, సామాన్యులకు అందుబాటులో శాస్త్రసాంకేతిక విప్లవ ఫలాలను నిలవటానికి, దేశ ఆర్థిక రంగం పరిపుష్టం కావడానికి సృజనశీల భావనలతో పాటు వినూత్న ప్రతిపాదనలతో కూడిన మేధో సంపత్తి ఆలోచనలు దోహదపడతాయనేది వాస్తవం. సాంప్రదాయ ప్రక్రియలకు ప్రత్యామ్నాయంగా క్రియాశీల, సరళ, బహుళ ప్రయోజన ఉపకరణాలు మార్కెట్‌లో ప్రవేశ పెట్టడానికి వినూత్న మేధో సంపత్తి అవసరం అవుతుందనే విషయాలను చర్చించడానికి ప్రతి ఏటా 26 ఏప్రిల్ రోజున విశ్వవ్యాప్తంగా 'ప్రపంచ మేధో సంపత్తి దినం (వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ డే)' పాటిస్తారు. వినూత్న ఆవిష్కరణలు, సృజనశీల ప్రక్రియలను ప్రోత్సహించే క్రమంలో మేధో సంపత్తి హక్కుల పరిరక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుంది.

ప్రపంచ మోధో సంపత్తి దినం-2023 నినాదం:

ప్రపంచ మేధో హక్కుల దినం-2023 నినాదంగా 'మహిళలు, మేధో సంపత్తి - సృజనశీల, వినూత్న ఆలోచనలకు ఊతం' అనే అంశాన్ని తీసుకోవడం జరిగింది. కొన్ని దేశాల్లో ఏప్రిల్ 26 నుంచి 30 వరకు 'ప్రపంచ మేధో సంపత్తి వారోత్సవాలు' జరుపుకునే ఆనవాయితీ ఉన్నది. ప్రతి వ్యాపారానికి ఓ స్పష్టమైన ఆలోచన ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలు విస్తరించబడి ఉన్నాయి. ఓ ఆవిష్కర్త మెదడులో అంకురించిన వినూత్న సృజనశీల ఆలోచనలకు కార్యరూపం ఇవ్వడం ద్వారా వ్యాపార సంస్థ ఆవిర్భవిస్తుంది. ఈ ఆలోచన విలక్షణతను కలిగి ఉన్నట్లైతే సామాన్యుని దృష్టిని ఆకర్షించి వ్యాపారం సత్వరమే వృద్ధి చెందుతుంది. మేధలో జనించిన నవ్య ఆలోచనలు మార్కెట్ అవసరాలకు అనుకూలంగా ఉండాలి. మార్కెట్‌లో సఫలమైన ఆలోచనలకు కారణమైన ఆవిష్కర్తలను, సృష్టి కర్తలను కొనియాడడానికి 'ప్రపంచ మేధో సంపత్తి దినం' వేదిక ఉపయోగపడాలి. ఆకర్షనీయ, ఉపయోగకరమైన వస్తువులు/ఉపకరణాలు/ఉత్పత్తులు/కంపెనీలు/పరిశ్రమలను ప్రోత్సాహపూర్వకంగా అభినందించడం మన కర్తవ్యంగా భావించాలి. సమాజ సేవతో పాటు దేశ ఆర్థిక గమనానికి ఊతం ఇవ్వగల చిన్న, మధ్య తరహా వ్యాపారాల ప్రగతి మేధో సంపత్తి మీదనే ఆధారపడి ఉండడంతో మేధో సంపత్తి హక్కులకు అధిక ప్రాధాన్యత సంతరించుకున్నది.

మోధో సంపత్తి హక్కులు:

భారత ప్రభుత్వ వాణిజ్య మంత్రిత్వశాఖ పరిధిలోకి మేధో సంపత్తి హక్కులు వస్తాయి. వాణిజ్య రంగంలో ప్రముఖంగా వాడబడే కళా ఖండాలు, చిహ్నాలు, పేర్లు, చిత్రాలు (ఇమేజెస్) లాంటివి మేధో సంపత్తులుగా వర్గీకరించబడినవి. మేధో సంపత్తికి కారణమైన ఆవిష్కర్తకు సరైన హక్కులు, గుర్తింపు ఉండేలా చట్టాలు చేయబడ్డాయి. మేధో సంపత్తి హక్కులు రెండు రకాలుగా ఉంటాయి. సాహిత్య, కళాత్మక క్రియలకు సంబంధించిన 'కాపీ రైట్స్' కనీసం 50 ఏండ్లు వరకు ఉంటాయి. పారిశ్రామిక రంగంలో వాడే ట్రేడ్‌మార్కులు, జియోగ్రాఫికల్ ఇండికేటర్స్, పెటెంట్లు, చిహ్నాలు, డిజైన్లు, ట్రేడ్ సీక్రెట్లు లాంటివి కూడా మేధో సంపత్తి హక్కులుగా గుర్తించబడినవి. ఆవిష్కర్తలు, సృజనశీలురకు చట్టం ద్వారా హక్కులు ఇవ్వబడ్డాయి. మేధో సంపత్తి రంగంతో ఆర్థిక పురోగతి, ఉద్యోగ కల్పన, పారిశ్రామిక ప్రగతి, వ్యాపార వెసులుబాటు లాంటి ప్రయోజనాలతో పాటుగా సామాన్యుని జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. ఆవిష్కర్తకు పరిమిత కాల వ్యవధితో కూడిన మేధో సంపత్తి హక్కులు లభించటం వల్ల ఆవిష్కర్తలకు ప్రోత్సాహం/గుర్తింపు కలుగుతుంది.

ప్రపంచ ఆవిష్కరణ సూచికలో భారతం:

జాతీయ మేధో హక్కుల విధానం-2016 ప్రకారం 'క్రియేటివ్ ఇండియా ; ఇన్నోవేటివ్ ఇండియా' నినాదంతో ముందు సాగడం జరుగుతున్నది. మేధో సంపత్తి హక్కుల పరిరక్షణకు 'డిపార్టుమెంటు ఆఫ్ ఇండస్ట్రియల్ పాలసీ అండ్ ప్రమోషన్' నాయకత్వంలో 'సెల్ ఫర్ ఐపిఆర్ ప్రమోషన్ అండ్ మేనేజ్‌మెంట్' విభాగం విశేష కృషి చేస్తున్నది. ప్రపంచ ఆవిష్కరణ సూచిక (గ్లోబల్ ఇన్నోవేటివ్ ఇండెక్స్)-2023 నివేదిక ప్రకారం 166 దేశాల జాబితాలో భారత ర్యాంకు 46 ఇవ్వబడింది. ఇండియాలో ఐసిటి, సర్వీస్ ఎగుమతులు, వినూత్న వస్తు ఎగుమతులు, విశ్వవిద్యాలయ నాణ్యతలు లాంటివి ఇన్నోవేషన్ వృద్ధికి దోహదపడుతున్నాయి. గ్లోబల్ ఇన్నోవేటివ్ ఇండెక్స్ జాబితా తొలి ర్యాంకులో యుయస్ఏ, స్వీడెన్, సింగపూర్, స్విజర్లాండ్ ఉండగా తరువాత స్థానాల్లో నెథర్లాండ్, కొరియా, జర్మనీ, ఫిన్‌లాండ్, చైనా, జర్మనీ, బెల్జియమ్ లు ఉన్నాయి.

ఈ జాబితాలో 46వ ర్యాంకు పొందిన భారత్‌లో నాణ్యమైన విద్యాసంస్థలు, ఉన్నత విద్య ప్రమాణాలు, మానవ వనరులు, మౌళిక సదుపాయాలు, ఆవిష్కర్తల ప్రోత్సాహం, పరిశోధనలకు నిధులు లాంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో ఇన్నోవేషన్ రంగంలో మన దేశ ర్యాంకు మెరుగు పడుతుందనటంలో సందేహం లేదు. ఆధునికతకు, సరళ జీవన విధానానికి పునాది వినూత్న సృజనశీల ఆవిష్కరణ అని నమ్ముదాం. ఆవిష్కర్తలను అక్కున చేర్చుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

పోర్టల్ ప్రయోజనాన్ని మెరుగుపరచడానికి మరియు అసంఘటిత కార్మికులకు రిజిస్ట్రేషన్ సౌలభ్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీమతి ఆర్తి అహుజా మరియు మంత్రిత్వ శాఖలోని ఇతర సీనియర్ అధికారుల సమక్షంలో కేంద్ర కార్మిక ఉపాధి మరియు పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖ మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ ఈరోజు ఈశ్రమ్ పోర్టల్‌లో కొత్త ఫీచర్లను ప్రారంభించారు.

(కార్మిక ఉపాధి మరియు పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పులశాఖ మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ ద్వారా ఈశ్రమ్ పోర్టల్‌లో కొత్త ఫీచర్ల ప్రారంభం)

ఈశ్రమ్ పోర్టల్‌లో జోడించిన కొత్త ఫీచర్లు ఈ పోర్టల్ వినియోగాన్ని మరింత మెరుగుపరుస్తాయి. అలాగే అసంఘటిత కార్మికులకు రిజిస్ట్రేషన్ సౌలభ్యాన్ని సులభతరం చేస్తాయి. ఈశ్రమ్ నమోదిత కార్మికులు ఇప్పుడు ఈశ్రమ్ పోర్టల్ ద్వారా ఉపాధి అవకాశాలు, నైపుణ్యం, అప్రెంటీస్‌షిప్, పెన్షన్ స్కీమ్, డిజిటల్ స్కిల్లింగ్ మరియు రాష్ట్రాల పథకాలతో కనెక్ట్ కావచ్చు.

వలస కార్మికుల కుటుంబ వివరాలను క్యాప్చర్ చేసే ఫీచర్ ఈశ్రమ్ పోర్టల్‌కు జోడించబడింది. కుటుంబంతో సహా వలస వచ్చిన వలస కార్మికులకు బాల విద్య మరియు మహిళా కేంద్ర పథకాలను అందించడంలో ఈ సదుపాయం సహాయపడుతుంది. ఇంకా సంబంధిత బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ (బిఓసిడబ్ల్యూ) వెల్ఫేర్ బోర్డ్‌తో ఇశ్రమ్‌లో నమోదు చేసుకున్న నిర్మాణ కార్మికుల డేటాను పంచుకోవడానికి కొత్త ఫీచర్ జోడించబడింది. ఈశ్రమ్ నిర్మాణ కార్మికులను సంబంధిత బిఓసిడబ్ల్యూ బోర్డుతో నమోదు చేయడానికి మరియు పథకాలకు ప్రాప్యతను నిర్ధారించడానికి ఇది ఉద్దేశించబడింది.

రాష్ట్ర/యుటి ప్రభుత్వాలతో ఈశ్రమ్ డేటాను పంచుకోవడానికి కేంద్ర మంత్రి అధికారికంగా డేటా షేరింగ్ పోర్టల్ (డిఎస్‌పి)ని కూడా ప్రారంభించారు. డేటా షేరింగ్ పోర్టల్ ఈశ్రమ్‌లో నమోదైన అసంఘటిత కార్మికుల కోసం సామాజిక భద్రత/సంక్షేమ పథకాల లక్ష్య అమలు కోసం సురక్షిత పద్ధతిలో ఆయా రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలతో ఈశ్రమ్ లబ్ధిదారుల డేటాను పంచుకోవడానికి అనుమతిస్తుంది. ఇటీవల, ఈ స్కీమ్‌ల ప్రయోజనాలను ఇంకా అందుకోని ఈశ్రమ్ రిజిస్ట్రన్ట్‌లను గుర్తించడానికి మంత్రిత్వ శాఖ ఈశ్రమ్ డేటాతో వివిధ స్కీమ్‌ల డేటాను మ్యాపింగ్ చేయడం ప్రారంభించింది. సాంఘిక సంక్షేమం/భద్రతా పథకాల ప్రయోజనాలను ఇంకా పొందని అసంఘటిత కార్మికులను రాష్ట్రాలు/యూటీలు గుర్తించి, ప్రాధాన్యతపై వారికి పథకాల ప్రయోజనాలను అందించగల ఈ డేటా ఆధారంగా రాష్ట్రాలు/యూటీలతో కూడా భాగస్వామ్యం చేయబడుతోంది.

కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ దేశంలోని కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోంది. ఈ ప్రయత్నంలో భాగంగా ఆధార్‌తో సీడ్ చేయబడిన అసంఘటిత కార్మికుల సమగ్ర జాతీయ డేటాబేస్‌ను రూపొందించడానికి మంత్రిత్వ శాఖ 26 ఆగస్టు 2021న ఈశ్రమ్ పోర్టల్‌ను ప్రారంభించింది. 21 ఏప్రిల్ 2023 నాటికి 28.87 కోట్ల మంది అసంఘటిత కార్మికులు ఈశ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్నారు.

పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహ విభాగం కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన రాజేష్ కుమార్ సింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని పరిశ్రమలు అంతర్గత వాణిజ్య ప్రోత్సాహం విభాగం ప్రస్తుత కార్యదర్శిగా ఉన్న శ్రీ అనురాగ్ జైన్, ఐఎఎస్ (ఎంపిః 89) ను రోడ్డు రవాణా హైవేల మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా నియమించిన తర్వాత ఆయన స్థానంలో శ్రీ రాజేష్ కుమార్ సింగ్ ఐఎఎస్ (కెఎల్ః 89) బాధ్యతలు స్వీకరించారు.

దీనికి ముందు ఆయన మత్స్య, పశు సంవర్ధక పాడి పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని పశు సంవర్ధక పాడి పరిశ్రమల కార్యదర్శిగా పని చేశారు.

భారతీయ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ అధికారి అయిన శ్రీ రాజేష్‌కుమార్ సింగ్ కేరళ కేడర్‌కు చెందిన 1989వ బ్యాచ్ అధికారి. కేంద్ర ప్రభుత్వంలో ఆయన డిడిఎ కమిషనర్‌గా, పెట్రోలియం సహజ వాయువుల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శిగా, వ్యవసాయం, సహకార రైతాంగ సంక్షేమ విభాగం సంయుక్త కార్యదర్శిగా, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ విజిలెన్స్ అధికారిగా వంటి అనేక ముఖ్యమైన బాధ్యతలను పోషించారు.

అంతేకాకుండా, ఆయన కేరళ ప్రభుత్వంలో రాష్ట్ర కార్యదర్శిగా, నగరాభివృద్ధి ఆర్థిక కార్యదర్శిగా పని చేశారు.

జీ-20 ఆరోగ్య మంత్రుల సమావేశంతో పాటు 2023 ఆగస్టు నెలలో భారతీయ వైద్య పరికరాల రంగంపై మూడు రోజుల ఇండియా మెడ్‌టెక్ ఎక్స్‌పో 2023

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:జీ-20 ఆరోగ్య మంత్రుల సమావేశం తో పాటు 2023 ఆగస్టు నెలలో భారతీయ వైద్య పరికరాల రంగంపై మూడు రోజుల ఇండియా మెడ్‌టెక్ ఎక్స్‌పో, 2023 నిర్వహించడానికి కేంద్ర ఫార్మాస్యూటికల్స్ విభాగం, పరిశ్రమ సంఘాలు సన్నాహాలు ప్రారంభించాయి. జీ-20 అధ్యక్ష హోదాలో భారతదేశం వ్యవహరిస్తున్న నేపథ్యంలో భారతదేశ వైద్య పరికరాల తయారీ రంగం శక్తి సామర్థ్యాలు, సాధించిన ప్రగతి, అభివృద్ధి సాధించడానికి గల అవకాశాలను ప్రపంచ దేశాలకు తెలియజేయాలన్న లక్ష్యంతో ఇండియా మెడ్‌టెక్ ఎక్స్‌పో, 2023 ను నిర్వహిస్తున్నారు.

గుజరాత్‌లోని గాంధీ నగర్‌లోని హెలిప్యాడ్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో మూడు రోజుల పాటు (18-20 ఆగస్టు 2023) వైద్య పరికరాల తయారీ రంగంపై తొలిసారిగా జాతీయ స్థాయి ఎక్స్‌పోను నిర్వహించాలని నిర్ణయించింది. జీ-20 ఆరోగ్య మంత్రుల సమావేశం 2023 ఆగస్టు 17-19 మధ్య గాంధీ నగర్‌లో జరగనుంది.

తొలుత ఇండియా మెడ్‌టెక్ ఎక్స్‌పో 2023 ను జనవరిలో నిర్వహించాలని భావించారు. అయితే, పరిశ్రమ వర్గాల నుంచి అందిన సూచనల మేరకు జీ-20 ఆరోగ్య మంత్రుల సమావేశంతో పాటు ఇండియా మెడ్‌టెక్ ఎక్స్‌పో 2023 ను నిర్వహించాలని నిర్ణయించారు. దీనివల్ల భారతదేశ వైద్య పరికరాల తయారీ రంగం ప్రపంచానికి పరిచయం అవుతుంది. పిఎల్ఐ పథకం, మెడికల్ డివైజెస్ పార్క్ పథకం మొదలైన కార్యక్రమాల ద్వారా వైద్య పరికరాల తయారీ రంగానికి ఫార్మాస్యూటికల్స్ శాఖ సహాయ సహకారాలు అందిస్తోంది. ఆరోగ్య సంరక్షణ రంగం మార్కెట్‌లో వైద్య పరికరాల తయారీ రంగం వాటా ఎక్కువగా ఉంది. ప్రస్తుతం వినియోగ వస్తువుల నుంచి ఇంప్లాంట్ చేయగల వైద్య పరికరాలు దేశంలో ఉత్పత్తి అవుతున్నాయి.పిఎల్ఐ పథకం సహకారంతో సిటి స్కాన్, ఎంఆర్ఐ, లినక్ వంటి అత్యాధునిక వైద్య పరికరాలు దేశంలో తయారు చేస్తున్నారు.

ఎక్స్‌పోలో దాదాపు 150 కి పైగా స్టార్టప్‌లు, 275 కి మించి భారతీయ, అంతర్జాతీయ వైద్య పరికరాల సంస్థలు, ఎంఎస్ఎంఈ యూనిట్లు, దాదాపు 50 పరిశోధనా సంస్థలు పాల్గొంటాయి. 200 మంది విదేశీ కొనుగోలుదారులు ఉత్పత్తిదారులతో వ్యక్తిగత చర్చలు జరుపుతారు.

భారతదేశంలో వైద్య పరికరాల రంగంలో వి11 బిలియన్ల వరకు కార్యకలాపాలు జరుగుతున్నాయని అంచనా. వైద్య పరికరాల తయారీ రంగం గత దశాబ్దంలో 10-12% వృద్ధి రేటు సాధించింది. 2030 నాటికి వైద్య పరికరాల తయారీ రంగం వి 50 బిలియన్ల స్థాయికి చేరుకునే అవకాశం ఉంది. గుజరాత్‌లో జరిగే ఎక్స్‌పో ద్వారా ప్రపంచానికి భారతదేశంలో వైద్య పరికరాల తయారీ సంస్థ తెలుస్తుంది. భారతీయ మెడ్‌టెక్ రంగానికి బ్రాండ్ గుర్తింపు కూడా లభిస్తుంది.

మన ఊరి పండుగలో ప్రజలు భాగస్వాములు కావాలి-కరుణాకర్ రెడ్డి

తిరుపతి, ఏప్రిల్ 25: మన ఊరి పండుగలో నగర ప్రజలంతా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి ఆలయం వద్ద మంగళవారం గంగ జాతర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గంగ జాతరను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఇటీవల ప్రభుత్వమే నిర్ణయించడం జరిగిందని వివరించారు. నగరంలో ఎటు చూసినా విస్తృతంగా నగరంలో హోల్డింగులు, పోస్టర్లు, స్టిక్కర్లతో పాటు వచ్చేనెలలో జరగనున్న గంగ జాతరను అందరిని భాగస్వాములతో నిర్వహించేందుకు ఇప్పటినుంచి అన్ని రకాల ఏర్పాట్లను చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు.

భక్తుల సంఖ్యను మరింత పెంచే విధంగా ప్రచారం చేయడంతో పాటు 50వేలకు పైగా పత్రికలు తిరుపతి సమీప ప్రాంతాల్లో విస్తృతంగా పంపిణీ చేసే ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గంగ జాతరలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని మనస్ఫూర్తిగా ప్రతి ఒక్కరినీ ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. భక్తుల కల్పవల్లి అయిన గంగమ్మ తల్లి జాతర అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాల తరహాలో నిర్వహించాలనే తలంపుతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర పండుగ ప్రకటించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, గంగమ్మ గుడి ఆలయ చైర్మన్ కట్టా గోపి యాదవ్, ఈవో మునికృష్ణయ్య, తిరుపతి కోపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్మన్ తొండం నాటి వెంకటేశ్వర్ రెడ్డి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు

పెరంబూర్(చెన్నై) ఏప్రిల్ 25 (ఎన్స్ ప్రెస్ న్యూ స్):; బీజేపీ కోరిక పరిశీలించిన మీదట కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే ఆలోచన విరమించుకున్నట్లు అన్నాడీఎంకే ప్రకటించింది. కర్ణాటక శాసనసభ ఎన్నికలు మే 10వ తేది జరునుండగా, నామినేషన్ల స్వీకరణ ఈ నెల 13న ప్రారంభమై 20వ తేదీతో ముగిసింది. ఈ విషయమై అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి విడుదల చేసిన ప్రకటనలో, కర్ణాటక ఎన్నికల్లో పులికేశి నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని నిర్ణయించి, అభ్యర్థిగా టి.అన్బరసన్‌ను ప్రకటించామన్నారు. ఈ నేపథ్యంలో, పులికేశి నియోజకవర్గం నుంచి పోటీ చేయాలనే ఆలోచన విరమించుకొని తమకు మద్దతివ్వాలని బీజేపీ అధిష్ఠానం టెలిఫోన్ ద్వారా సంప్రదించిందని తెలిపారు. బీజేపీ కోరికను పార్టీ నేతలతో చర్చించామన్నారు.

అందరి అభిప్రాయంతో అన్బరసన్ నామినేషన్ ఉపసంహరించుకోవాలని కోరినట్లు పళనిస్వామి తెలిపారు. కాగా, కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఓపీఎస్ తరపు అభ్యర్థులు ఇద్దరు నామినేషన్ ఉపసంహరించుకున్న నేపథ్యంలో, ఈపీఎస్ అభ్యర్థి కూడా నామినేషన్ వెనక్కు తీసుకున్నారు.

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యాసంతా అవినాశ్‌రెడ్డిపైనే...

- తమ్ముడి కోసం పరిపాలన పక్కకు

- పెద్ద పెద్ద లాయర్లను రంగంలోకి దించినా సుప్రీంకోర్టులో చుక్కెదురు

అమరావతి-ఏప్రిల్ 25 (ఎన్స్ ప్రెస్ న్యూ స్); ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యాసంతా తన తమ్ముడు, కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డిపైనే ఉంది. తన చిన్నాన్న, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అవినాశ్‌ను సీబీఐ అరెస్టు చేయకుండా నివారించేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలివ్వడం లేదు. దివ్యశక్తులు ఉన్న స్వామీజీలు కమ్ లాబీయిస్టులను నమ్ముకున్నా ప్రయోజనం శూన్యం. తమ్ముడి కోసం పరిపాలనను పక్కనపెట్టారు. పెద్ద పెద్ద లాయర్లను రంగంలోకి దించినా సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. అవినాశ్‌కు ముందస్తు బెయిల్ ఇస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను కొట్టివేసింది. దీంతో జగన్ మానసికంగా అలజడికి గురయ్యారని ఆయన సన్నిహిత వర్గాలు అంటున్నాయి. వాస్తవానికి ఆయనకు ఇటీవల వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. గత ఎన్నికల్లో రాజకీయ లబ్ధికి బాగా వాడుకున్న కోడికత్తి కేసు ఇప్పుడు ఆయన మెడకే చుట్టుకుంటోంది. ఈ దాడి కేసులో కుట్రకోణం లేదని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) తేల్చేసింది.ఇదే సమయంలో వివేకానందరెడ్డి హత్యకేసులో విస్తృత కుట్ర కోణంపై దర్యాప్తు జరపాలని సాక్షాత్తూ సుప్రీంకోర్టే సీబీఐని ఆదేశించింది. దీంతో దర్యాప్తు సంస్థ మరింత క్రియాశీలమై జగన్ మరో చిన్నాన్న, అవినాశ్ తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డిని.. అంతకుముందే ఆయనకు అత్యంత సన్నిహితుడు ఉదయ్‌కుమార్‌రెడ్డిని అరెస్టు చేసింది. వివేకా హత్య తాలూకు ఆనవాళ్లు తుడిచేయడంలో, గుండెపోటు కథ ప్రచారంలో వీరిద్దరి తో పాటు అవినాశ్‌దే కీలక పాత్ర అని కోర్టుకు నివేదించింది. ఈ నెల 25వరకు అవినాశ్‌ను అరెస్టు చేయొద్దని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై సుప్రీంకోర్టుకు వెళ్లిన వివేకా కుమార్తె సునీతారెడ్డి.. అవినాశ్ పాత్రపై సీబీఐ చెప్పిన విషయాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు ముఖ్యమంత్రిని మరింత ఇరకాటంలో పడేశాయి. ఏ క్షణంలోన్నైనా అవినాశ్‌ను సీబీఐ అరెస్టు చేసే అవకాశం ఉండడంతో ఆయన కలవరపడుతున్నట్లు తెలుస్తోంది. తాజా పరిణామాలు ఆయనకు కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయని.. అవినాశ్ అరెస్టు జరిగితే వ్యక్తిగతంగానే గాక.. రాజకీయంగానూ తనకు తీవ్రనష్టం వాటిల్లుతుందని ఆయన ఆందోళన చెందుతున్నారని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి.

సమీక్షలన్నీ అన్యమనస్కంగానే..!

తమ్ముడికి న్యాయ సహాయం అందించే క్రమంలో ఆయన పార్టీ కార్యకలాపాలనే కాదు.. ప్రభుత్వ పాలనను సైతం పక్కనపడేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే పాలన పడకేసిన విషయం బయటకు పొక్కకుండా రోజూ వివిధ శాఖలపై సమీక్షలు జరుపుతున్నా.. అవన్నీ మొక్కుబడిగానే సాగుతున్నాయని.. సీఎం అన్యమనస్కంగా కనిపిస్తున్నారని రాజకీయ వర్గాలు అంటున్నాయి. నిజానికి వైఎస్ భాస్కర్‌రెడ్డిని సీబీఐ అరెస్టు చేసిన నాటి నుంచీ జగన్ ఇదే తీరున ఉన్నారని సన్నిహిత వర్గాలూ చెబుతున్నాయి. అవినాశ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డిలను పార్టీ కాపాడుకు ంటుందని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వైసీపీ కేంద్ర కార్యాలయం వేదికగా ప్రకటించినా.. ఇప్పుడు సుప్రీంకోర్టులో చుక్కెదురు కావడం జగన్‌కు మింగుడుపడడం లేదని సమాచారం. ఉద్దండులైన సీనియర్ న్యాయవాదులనే కాదు.. పేరున్న లాబీయిస్టులనూ రంగంలోకి దించారు. జ్యోతిష్కుడు విజయకుమార్‌ను ఇటీవల మైసూరు నుంచి ప్రత్యేక విమానంలో తాడేపల్లి క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని ఐదారు గంటల పాటు 'ఆశీర్వచనాలు' అందుకున్నారు. స్వామీజీలను సైతం ఆశ్రయించడం చూస్తే.. జగన్ ఆత్మస్థైర్యం బాగా దెబ్బతిన్నట్లు అర్థమవుతోందని రాజకీయ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. వివేకా హత్య కేసు పరిణామాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రభుత్వ పెద్దలు ఓ సర్వేను తెరపైకి తెచ్చారు. ఇప్పటికిప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగితే ఆంధ్రలో 25 లోక్‌సభ స్థానాలకు గాను వైసీపీకి 24-25 వస్తాయంటూ ఓ ఆంగ్ల చానల్ ఇటీవల సర్వే ఇచ్చింది. జగన్ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఇమేజ్ పెంచుకునేందుకు ఆ చానల్‌తో కోట్లాది రూపాయలతో ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో సదరు చానల్ ఈ సర్వేతో స్వామిభక్తి చాటుకుందని ప్రజలు కూడా గ్రహించారు.

బకాయిలు చెల్లించాలి.. బిల్ట్ కార్మికుల నిరాహార దీక్ష

వరంగల్, ఏప్రిల్ 25:తమ సమస్యలు పరిష్కరించాలని, తమకు రావలసిన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం బిల్ట్ కార్మికులు మంగళవారం ఉదయం బిల్ట్ మెయిన్ గేట్ వద్ద ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ? 2014 ఏప్రిల్ 5న బిల్ట్ కర్మాగారంలో ఉత్పత్తి నిలిపివేసిన నాటి నుండి బిల్ట్ యాజమాన్యం కానీ, ప్రభుత్వం కానీ కార్మికుల సంక్షేమం గురించి, కార్మికుల సమస్యలను పరిష్కరించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్సీఎల్టీ కోర్టు తీర్పు రీ సొల్యూషన్ ప్రొఫెషన్ (ఆర్ పి) కి 69 కోట్లు, బిల్ట్ కార్మికులకు 6 కోట్లు చెల్లించాలని అనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

ఈ విషయంపై ఎన్సీఎల్టీ కోర్టు పునః సమీక్షించాలని డిమాండ్ చేశారు. బిల్ట్ కార్మికులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న 52 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని, 64 నెలల పెండింగ్ పిఎఫ్ (భవిష్య నిధి జమ చేయాలని) చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రాడ్యువిటీ చట్ట ప్రకారం చెల్లించాలని, బిల్ట్ కాలనీకి విద్యుత్ సరఫరా ఇప్పించాలని, పీఎఫ్ కార్మికులకు ఫుల్ సెటిల్మెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బిల్ట్ కర్మాగారంకు ఇస్తానన్న 327 కోట్లు కార్మికులకు ఇచ్చి ఆదుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిల్ట్ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ అయిన కార్మికులకు సెటిల్మెంట్ చేయాలని, వారికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బిల్ట్ కార్మికుల సమస్యపై చీమ కుట్టినట్లు కూడా లేదని, అన్ని పార్టీల నాయకులు కూడా బిల్ట్ కార్మికులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ఆరోపించారు. రాజకీయ పార్టీల నాయకులు కూడా బిల్ట్ కార్మికులను, బిల్ట్ కార్మిక కుటుంబాలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నారని, ఎన్నికల సమయంలో మాత్రమే వారికి బిల్ట్ కార్మికులు గుర్తుకొస్తున్నారని ఆరోపించారు.

గ్రామ సచివాలయాల సందర్శన.. ప్రజలతో మమేకం అవుతున్నాం: కాకాణి

అమరావతి, ఏప్రిల్ 25: గ్రామ సచివాలయాల సందర్శనతో ప్రజలతో మమేకమం అవుతున్నామని ఏపీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవార

కేయూలో సీఎల్పీ నేత భట్టి పీపుల్స్ మార్చ్ - విద్యార్థులతో ముఖాముఖి

వరంగల్, ఏప్రిల్ 25:పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తూ ప్రజల కష్టాలు తెసుకుంటున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను.. తమ కష్టాలు, బాధలు తెసుకులనేందుకు ఒక్కసారి కాకతీయ యూనివర్సిటీకి రావాలని ఆహ్వానించారు. విద్యార్థుల ఆహ్వానం మేరకు వారి ఇబ్బందులు ప్రత్యక్షంగా వారితో మాట్లాడి తెలుసుకునేందుకు యూనివర్సిటీకి భట్టి విక్రమార్క వెళ్లారు. యూనివర్సిటీల ప్రైవేటీకరణ, గ్రూప్ పేపర్ల లీకేజీ, రిజర్వేషన్ల ఇబ్బందులను సమస్యలనుయ సీఎల్పీ నేత దృష్టికి విద్యార్థులు తీసుకువచ్చారు.

సూర్యపేటకు చెందిన రాజశేఖర్ మాట్లాడుతూ.. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని.. వారి కోటా వారికి ఇవ్వాల్సిందేనేని . అదే విధానాన్ని చట్టసభల్లో కూడా కేసీఆర్ అమలు చేయాలని కోరారు.మరో విద్యార్థి దోంగ్రూ కవ్రూ మాట్లాడుతూ.. విద్యార్థుల లక్ష్యాన్ని కేసీఆర్ ప్రభుత్వం లక్ష్యలకు అమ్ముకుంటోందని ఆవేదనగా చెప్పారు. రూ.5 భోజనం తింటూ.. చదువుకుని ఉద్యోగాలకు ప్రిపేరవుతున్నామని . కానీ ఉద్యోగాలను అమ్ముకుని బతుకున్నారు. రోస్టర్ పాయింట్లు చూస్తేంటే మాకు దడ పుడ్తోంది.. మహిళలకు రిజర్వేషన్లు కల్పించాల్సిందే.. కానీ పురుషులకోటా మాత్రం కచ్చితంగా అమలు చేయాలి. తెలంగాణకుకావాల్సింది.. కుటుంబ రాజ్యం.. మత రాజ్యం కాదు.. ప్రజాస్వామ్య రాజ్యం కావాలని చెప్పారు.

విద్యార్థి రాకేష్ మాట్లాడుతూ.. లైబ్రరీలో పుస్తకాలు లేవు, భోజనం బాగుండం లేదు.. రెగ్యులర్ ఫ్యాకల్టీ లేదు.. అవుట్ సోర్సింగ్ ప్యాకల్టితో తరగతులు చెప్పిస్తున్నారు. గురుకుల పోస్టుల భర్తీలో పురుష అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది.

అనంతరం సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో కాకతీయ యూనివర్సిటీ ఒక పెద్ద వర్సిటీగా, ఎన్నో ఉద్యమాలకు, భావజాలాలకు, సామాజిక మార్పులకు వేదికగా నిలిచిందన్నారు. ఇలాంటి పవిత్ర ప్రాంతంలో నిలబడి మాట్లాడ్డం ఒక అదృష్టంగా నేను భావిస్తున్న అన్నారు . తెలంగాణలో ఇలాంటి రోజు వస్తుందని నేను ఊహించలేదని. ఇలాంటి రోజెప్పు రావద్దనే సోనియమ్మ తెలంగాణ ఇచ్చిందన్నారు. రాష్ట్ర సంపద నాలుగుకోట్ల మందికి పంచబడి, ప్రతి ఒక్కరూ ఆత్మ గౌరవంతో జీవించాలని సోనియమ్మ ఆలోచన చేసిందన్నారు. సకల సమస్యలకు పరిష్కారం తెలంగాణ ఏర్పాటు మాత్రమే అనుకున్నామని, కానీ ఉమ్మడి రాష్ట్రంతో పోలిస్తే ఇప్పుడే సమస్యలు, ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయన్నారు.

ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలు, ప్రభుత్వరంగ సంస్థల్లోని ఖాళీలను ప్రభుత్వం నింపడం లేదు.కొలువుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆ లక్ష్యాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం దెబ్బతీసింఇది. నీళ్లు, నిధలు, నియామకాలు, ఆత్మగౌరవం, తెలంగాణ లక్ష్యాలు నెరవేరేవరకూ విద్యార్థి లోకం పోరాటినికి సిద్ధం కావాలి.

సమాజానికి ఉపయోగపడే మేధస్సు కలిగిన మానవవనరులు విద్యార్థలని గుర్తించాలననారు. విద్యార్థుల భావజాలాలు, ఆలోచనలు, సమాజ మార్పుకు దోహదపడే ఎన్నో చట్టాలు వచ్చేందుకు దోహదపడ్డాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 11 వర్సిటీలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసినవే నంటూ ఈ తొమ్మిదిన్నర ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కటి వర్సిటీని ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు? ఉన్న ప్రభుత్వ వర్సిటీలను నిర్వీర్యం చేసే కుట్రను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తోందని ఆరోపించారు.

కేసీఆర్ ఇంకా కొనసాగితే వర్సిటీ భూములను కూడా అమ్మేస్తారని వ్యాఖ్యానించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నుంచి అదనంగా ఒక్క ఎకరాకు సాగునీరు పారలేదన్నారు. వరంగల్ జిల్లాలో సాగుకు అందుతున్న నీళ్లన్ని కాకతీయ కాలువ, దేవాదుల ఎత్తిపోత పథకం ఫేజ్ 1 నుంచేనని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవం లేకుండా 70 ఏళ్లనాటి ఫ్యూడల్ వ్యవస్థను పునరుద్ధరించేలా బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తోందన్నారు.. టీ.ఎస్.పీ.ఎ.ఎస్సీ రద్దుకు రాష్ట్రపతికి లేఖ రాస్తానని చెప్పారు.

చంద్రబాబు హయాంలో పరిశ్రమల్లో ఉద్యోగాలు సున్నా.. మంత్రి కాకాణి

అమరావతి, ఏప్రిల్ 25: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఊసేలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం ఆయన మండలంలోని పైనం పురం గ్రామపంచాయతీలో రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సర్పంచ్ కావలి విజయ్ కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. మంత్రికి సర్పంచ్ అనుచరులు ఘనంగా స్వాగతం పలికారు. మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వెట్టా విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ సుగుణ, మాజీ జెడ్పిటిసి నెల్లూరు శివప్రసాద్, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి కాకాణి మీడియాతో మాట్లాడుతూ.. పారిశ్రామిక ప్రాంతమైన తీర ప్రాంతం నందు పరిశ్రమల స్థాపనలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా.. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలు ప్రతిపక్షాలు ఆందోళన చేస్తే కేసులు పెట్టేవారని మంత్రి విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉద్యోగాలు కల్పించే విషయంలో ఎవరు పోరాటం చేసినా ప్రజలను ఇబ్బంది పెట్టకుండా పోలీసులకు స్వేచ్ఛ ఇచ్చామని మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. చంద్రబాబు పరిపాలన దోపిడీ పరిపాలనని మంత్రి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తూ సమస్యలు తెలుసుకుంటూ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

హైదరాబాద్ ఏప్రిల్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్); అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలని, గత మార్చిలో వడగండ్ల వానలతో నష్టపోయిన రైతులకు హామీ ఇచ్చిన సీఎం మాట నిలబెట్టుకోవాలని తెలంగాణా రైతు హక్కుల సాదన సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్ము ప్రేం సాగర్ యాదవ్ డిమాండ్ చేసారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలతో రైతన్నలు పూర్తిగా నష్టపోయారని కొమ్ము ప్రేం సాగర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు నష్టపోయిన రైతులందరికీ యుద్ధప్రాతిపదికన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేల నగదుతోపాటు వచ్చే సీజన్లో పూర్తి సబ్సిడీతో ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అందించాలని ప్రేం సాగర్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. అలాగే ఇండ్లు దెబ్బతిన్న వారికి డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వాలన్నారు. పిడుగుపాటుతో చనిపోయిన కుటుంబా లకు లక్ష రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. గత మార్చిలో కురిసిన వడగండ్ల వానలతో నష్టపో యిన రైతులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎకరాకు 10 వేల రూపాయల నష్టప రిహారం ఇస్తామని హామీ ఇచ్చారని ఆ మాటను వెంటనే నిలబెట్టుకోవాలని ప్రేం సాగర్ యాదవ్ డిమాండ్ చేశారు.

అదానీ, చైనా, ఇతర అంశాలపై "మౌన్ కీ బాత్" నడుస్తోంది

-కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేష్ వ్యంగ్యోక్తులు

న్యూఢిల్లీఏప్రిల్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నెలవారీ రేడియా ప్రోగ్రాం "మన్ కీ బాత్" 100వ ఎపిసోడ్ ఈనెల 30న నభూతో నభవిష్యతి అన్న రీతిలో ప్రసారం చేసేందుకు బీజేపీ విస్తృత ఏర్పాట్లు చేస్తుండగా, ఈ ప్రోగ్రాంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేష్ వ్యంగ్యోక్తులు సంధించారు. అదానీ, చైనా, ఇతర అంశాలపై ''మౌన్ కీ బాత్'' నడుస్తోందని అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ట్వీట్ చేశారు."పీఎం శక్తివంతమైన పీఆర్ యంత్రాంగం 'మన్ కీ బాత్' 100 ఎపిసోడ్ అంటూ ఊదరగొడుతోంది. మరోవైపు అదానీ, చైనా, సత్యపాల్ మాలిక్ వెల్లడించిన అంశాలు, ఎంఎస్ఎంఈల విధ్వంసం, ఇతర కీలక అంశాలపై 'మౌన్ కీ బాత్' నడుస్తోంది" అని జైరామ్ రమేష్ ఆ ట్వీట్‌లో విమర్శించారు.మోదీ 'మన్ కీ బాత్' 100వ ఎపిసోడ్‌ను దేశవ్యాప్తంగా ప్రసారం చేసేందుకు బీజేపీ సన్నాహాలు చేస్తోంది. ఆయా నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేసే బాధ్యతను కేంద్ర మంత్రులు, ఎంపీలకు అప్పగించింది. ఆరోజున జరిగే వివిధ కార్యక్రమాల్లో పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు నేతలు పాల్గొంటారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం రూ.100 నాణేలను కూడా విడుదల చేస్తోంది.దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని చేపట్టిన 'మన్ కీ బాత్' రేడియో కార్యక్రమం ఇప్పటి వరకూ 99 ఎపిసోడ్లు పూర్తి చేసుకుంది. స్వచ్ఛ భారత్, బేటీ బచావో బేటీ బడావో, వాటర్ కన్జర్వేషన్, ఆయుష్, ఖాదీ తదితర అంశాలు ఆయా ఎపిసోడ్‌లో ప్రస్తావించడం, అంతగా గుర్తింపునకు నోచుకోని వ్యక్తులను వెలుగులోకి తేవడం సహా అనేక అంశాలతో ఈ రేడియో ప్రోగ్రాం జనబాహుళ్యానికి దగ్గరైంది. 2014 అక్టోబర్ 3న 'మన్ కీ బాత్' కార్యక్రమం ప్రారంభమైంది. ప్రతి నెలా చివరి ఆదివారం మధ్యాహ్నం 11 గంటలకు ఆల్ ఇండియా రేడియా, డీడీ నెట్‌వర్క్‌లో 'మన్ కీ బాత్' ప్రసారం అవుతోంది. 100వ ఎపిసోడ్‌ను దేశవ్యాప్తంగానే కాకుండా వివిధ దేశాల్లో లైవ్ ప్రసారం చేసేందుకు బీజేపీ సన్నాహాలు చేస్తోంది.

నడిరోడ్డుపై యువకుడిని దారుణ హత్య

మంచిర్యాల ఏప్రిల్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: జిల్లాలోని ఇందారంలో నడిరోడ్డుపై యువకుడిని అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటనలో కొత్త కోణం వెలుగులోకి వచ్చింది. ఇందారంలో మహేష్(25) అనే యువకుడు దారుణ హత్య గురయ్యాడు. వివాహితను వేధిస్తున్నాడనే హత్య జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే పెళ్లికి ముందు యువతి, మహేష్ మధ్య ప్రేమ వ్యవహారం నడువగా.. విషయం తెలిసిన కుటుంబసభ్యులు యువతిని వేరొకరికి ఇచ్చి పెళ్లి చేశారు. ఇది జీర్ణించుకోలేని మహేష్.. యువతి భర్తకు తమ వీడియోలు, ఫొటోలు పంపించాడు. ఈ క్రమంలో అవమానభారంతో యువతి భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. మహేష్ వల్లే యువతి భర్త ఆత్మహత్య చేసుకున్నా డని.. అతడిపై యువతి కుటుంబస భ్యులు కక్ష పెంచుకున్నారు. అదును చూసి మహేష్‌ను అత్యంత కిరాతకంగా హతమార్చారు. నడిరోడ్డుపై ఇద్దరు మహిళలు, ఇద్దరు యువకులు కలిసి మహేష్‌ను బండరాయితో కొట్టి చంపారు. అందరూ చూస్తుండగానే యువతి కుటుంబసభ్యులు ఈ దారుణానికి పాల్పడ్డారు. హత్యా దృశ్యాలను స్థానికులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది వైరల్‌గా మారింది. మహేష్ హత్యపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిలకు బెయిల్

హైదరాబాద్ ఏప్రిల్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్) : వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిలకు బెయిల్ మంజూరైంది. నాంపల్లి కోర్టు ఆమెకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ.30 వేలు, ఇద్దరి పూచీకత్తుతో షర్మిలకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. విదేశాలకు వెళ్లాలంటే కోర్టు అనుమతి తప్పనిసరి అని కోర్టు స్పష్టం చేసింది. పోలీసులపై దాడి కేసులో షర్మిల సోమవారం నాడు అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. నాంపల్లి కోర్టులో ఇరు పక్షాల వాదనలు నడిచాయి. షర్మిలను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని ఆమె తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. షర్మిలపై నమోదు చేసిన సెక్షన్లన్నీ 6 నెలలు, మూడేళ్లలోపు జైలు శిక్ష పడేవేనని షర్మిల లాయర్ చెప్పారు.

ఖమ్మం, మధిర, పాలేరు సమావేశాలకు అతిథిగా హాజరైన ఎంపీరవిచంద్ర

ఖమ్మం, ఏప్రిల్ 25: (నేటినిజం ప్రతినిధి): రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మంగళవారం జరిగిన బీఆర్ఎస్ ఖమ్మం,మధిర, పాలేరు నియోజకవర్గాల స్థాయి ప్రతినిధుల సమావేశాలకు అతిథిగా హాజరయ్యారు.ఖమ్మంలో మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ నాయకత్వాన ఏర్పాటైన సమావేశంలో లోకసభలో బీఆర్ఎస్ పక్ష నాయకులు నామా నాగేశ్వరరావు,పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్సీ తాతా మధు,డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం,నగర మేయర్ నీరజ తదితరులు పాల్గొని ప్రసంగించారు.అటుతర్వాత రవిచంద్ర మధిర సమావేశానికి హాజరయ్యారు,జెడ్పీ ఛైర్మన్, నియోజకవర్గ ఇంఛార్జి లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే,విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బొమ్మెర రాంమూర్తి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.అనంతరం ఖమ్మం రూరల్ మండలం పెద్ద తండాలో ఏర్పాటు చేసిన పాలేరు నియోజకవర్గ ప్రతినిధుల సమావేశానికి ఎంపీ రవిచంద్ర అతిథిగా హాజరయ్యారు.ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి నాయకత్వన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధు,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శేఖర్,వేణుతదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశాలకు ఆయా నియోజకవర్గాల స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,గులాబీ శ్రేణులు ఉత్సాహంగా హాజరయ్యారు.ఈ సమావేశాలలో "జై తెలంగాణ జైజై తెలంగాణ,"వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి,"జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్",''వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేటీఆర్ వర్ధిల్లాలి,"వర్ధిల్లాలి వర్ధిల్లాలి బీఆర్ఎస్ వర్ధిల్లాలి"అనే నినాదాలు మిన్నంటాయి.

తిరిగి రాబట్టిన దొంగతనానికి గురైన చోళుల కాలం నాటి హనుమంతుడి విగ్రహం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25: దొంగతనానికి గురైన చోళుల కాలం నాటి హనుమంతుడి విగ్రహాన్ని తిరిగి స్వాధీనం చేసుకొని, తమిళనాడు ఐడల్ వింగ్ (విగ్రహాలను నిర్వహించే విభాగం)కు అందచేశారు.

ఈ హనుమంతుని విగ్రహాన్ని అరియలూర్ జిల్లాలోని పొట్టవేలి వెల్లూర్‌లో శ్రీవరదరాజ పెరుమాళ్‌కు చెందిన వైష్ణవ ఆలయం నుంచి దొంగలించారు.

ఇది చోళుల కాలానికి (14-15వ శతాబ్దం)కు చెందింది.

దీనిని 1961లో ఫ్రెంచ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పాండిచ్చేరీ తమ వివరణ పట్టికలో నమోదు చేసింది. ఈ విగ్రహాన్ని కాన్‌బెర్రాలోని భారత్ హై కమిషనర్‌కు అందించారు.

ఈ విగ్రహాన్ని 2023 ఫిబ్రవరి చివరి వారంలో భారత్‌కు తీసుకువచ్చి, దానిని కేస్ ప్రాపర్టీ (కోర్టు ఆధీనంలో ఉన్న ఆస్తి)గా తమిళనాడు ఐడల్ వింగ్‌కు 18.04.2023న అప్పగించారు.

భారత ప్రభుత్వం దేశ పురాతన వారసత్వ సంపదను దేశంలో పరిరక్షించేందుకు కృషి చేస్తూ, గతంలో చట్టవిరుద్ధంగా తీసుకువెళ్ళిన పురాతన వస్తువులను వెనక్కి తీసుకువచ్చేందుకు కీలకంగా పాత్ర పోషిస్తోంది. నేటివరకూ 251 పురాతన వస్తువులను వివిధ దేశాల నుంచి వెనక్కి తీసుకురాగా, ఇందులో 238 వస్తువలను 2014 నుంచి తిరిగి తీసుకువచ్చింది.

బీఆర్ఎస్ - బీజేపీ మధ్య ఉన్న అండర్ స్టాండ్ ఏంటీ?..

హనుమకొండ ఏప్రిల్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: లౌకిక వాదానికి భిన్నంగా కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యాలపై ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపలేదని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క విమర్శించారు. మంగళవారం హనుమకొండలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ - బీజేపీ మధ్య ఉన్న అండర్ స్టాండ్ ఏంటీ?.. అలాగే ఎంఐఎం బీఆర్ఎస్.. ఈ రెండు పార్టీలకు బీజేపీతో ఉన్న అవగాహన ఏంటని ప్రశ్నించారు. ఎస్సీ ఎస్టీ లకు భారత రాజ్యాంగం ప్రకారం కాంగ్రెస్ రిజర్వేషన్లు కల్పించిందని, ఇప్పుడు వాళ్లు రిజర్వేషన్లు కల్పించేది ఏమిటని మండిపడ్డారు.కొత్త రాష్ట్రమని రెండోసారి కేసీఆర్ కు అవకాశం ఇస్తే, ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేశారని, నిధులు నియామకాలు లేకుండా దోపిడీ చేశారని భట్టి విక్రమార్క దుయ్యబట్టారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని బీజేపీ చెప్పిందని.. 9 ఏళ్ళలో 18 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయో బండి సంజయ్ సమాధానం చెప్పాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలన్నారు. ప్రభుత్వాలు చెప్పిన మాటలు చేతల్లో లేవని భట్టి విక్రమార్క అన్నారు.

ముఖ్యమైన మైలురాయిని దాటిన నేషనల్ టెలి మెంటల్ హెల్త్ ప్రోగ్రామ్ ఆఫ్ ఇండియా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:దేశ వ్యాప్తంగా అందరికీ నాణ్యమైన మానసిక ఆరోగ్య సంరక్షణ అందించాలన్న ప్రభుత్వ సంకల్పం నెరవేరుతోంది. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన టెలి మెంటల్ హెల్త్ అసిస్టెన్స్ అండ్ నెట్‌వర్కింగ్ అక్రాస్ స్టేట్స్ (టెలి మనస్) హెల్ప్‌లైన్ ప్రారంభించిన అక్టోబర్ 2022 నాటినుండి 100, 000 కాల్స్‌ను అందుకోవడం ద్వారా మైలురాయిని చేరుకుంది.

కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా చేసిన ట్వీట్‌లో ఈ ఘనత సాధించిన దేశవాసులను అభినందించారు.

నేషనల్ టెలీ మెంటల్ హెల్త్ ప్రోగ్రామ్ ఆఫ్ ఇండియా 10 అక్టోబర్ 2022న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రారంభించబడింది. ప్రస్తుత మానసిక ఆరోగ్య సంరక్షణ సేవలకు ప్రోత్సాహాన్ని అందించిన డిజిటల్ మెంటల్ హెల్త్ ఎకోసిస్టమ్‌ను రూపొందించడం ఈ సేవ లక్ష్యంగా పెట్టుకుంది. దేశంలోని మారుమూల ప్రాంతంలో కూడా మానసిక ఆరోగ్య సంరక్షణ సేవలను 24బీ7 అందించాలని ధ్యేయంగా పెట్టుకుంది. కొవిడ్ నేపథ్యంలో డిజిటల్ మెంటల్ హెల్త్ నెట్‌వర్క్ అత్యవసరమయింది. ఈ సేవలు టోల్-ఫ్రీ నంబర్ 14416 / 1800-89-14416 ద్వారా వ్యక్తులందరికీ ఉచితంగా అందుబాటులో ఉంటాయి.

కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన ఈ దేశవ్యాప్త సేవ విజయవంతంగా మొదటి 6 నెలల పనితీరును పూర్తి చేసింది. ప్రస్తుతం 27 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో 38కి పైగా ఫంక్షనల్ టెలి మనస్ సెల్‌లు విస్తరించి మానసిక ఆరోగ్య సేవలు అందిస్తున్నాయి. 20 భాషలు మరియు 1600 మంది శిక్షణ పొందిన కౌన్సెలర్లు మొదటి లైన్ సేవలను అందిస్తున్నారు. టెలిమనస్‌కు ఇప్పటివరకు వచ్చిన చాలా కాల్‌లు మానసిక స్థితి, ఒత్తిడి, పరీక్షకు సంబంధించిన ఆందోళన, గృహపరమైన ఆటంకాలు మరియు నిద్ర భంగం వంటి ఇబ్బందులపై వచ్చాయి.

దేశంలో మానసిక ఆరోగ్య సంక్షోభ నివారణకు కేంద్ర ఆరోగ్య ఉ కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 2022-23 కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన టెలి మనస్ కార్యక్రమం ప్రజలు తమ మానసిక ఆరోగ్య సమస్యలకు మద్దతునిచ్చేలా చేయడంలో ఒక వినూత్న కార్యక్రమం.

నేషనల్ టెలి మెంటల్ హెల్త్ ప్రోగ్రామ్ ఆఫ్ ఇండియా సామర్థ్య నిర్మాణ కార్యక్రమాల ద్వారా దేశంలోని మానసిక ఆరోగ్య శ్రామిక శక్తిని నిర్మించడంపై దృష్టి సారిస్తోంది, అదే సమయంలో మానసిక ఆరోగ్య సేవలు ప్రతి ఇంటికి మరియు ప్రతి వ్యక్తికి ఉచితంగా అందేలా చూస్తుంది, సమాజంలోని అత్యంత దుర్బలమైన మరియు చేరుకోని వర్గాలను లక్ష్యంగా చేసుకుంది.టెలి మనస్ 6 నెలల్లో 1 లక్ష మార్కును చేరుకోవడంతో భారతదేశం అంతటా పటిష్టమైన డిజిటల్ మెంటల్ హెల్త్ నెట్‌వర్క్‌ను నిర్మించాలనే దాని అంతిమ లక్ష్యాన్ని సాధించడంలో ఇది కొత్త మార్గాన్ని సంతరించుకుంది.

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

రామన్నపేట, ఏప్రిల్ 24 : పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. రామన్నపేట-జైకేసారం గ్రామాల మధ్య రూ.4.15 కోట్లు, రామన్నపేట-లక్ష్మాపురం గ్రామాల మధ్య రూ.3.30 కోట్లతో చేపట్టిన పంచాయతీరాజ్ బీటీ రోడ్ల మరమ్మతు పనులకు సోమవారం ఆయన శుంకస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ? నియోజకవర్గంలో దెబ్బతిన్న బీటీ రోడ్ల మరమ్మతు పనులను దశల వారీగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. పనులను నాణ్యతతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాలకు అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయడంతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 27 అవార్డుల్లో రాష్ట్రానికి 8 అవార్డులు రావడం ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధికి నిదర్శనమన్నారు. మండలంలో ఇప్పటికే కమ్యూనిటీ హాళ్లు, సీసీ రోడ్ల నిర్మాణానికి 4.70 కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా మన ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలువాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతిబలరాం, జడ్పీటీసీ వున్న లక్ష్మీజగన్‌మోహన్, పీఏసీఎస్ చైర్మన్ సంద్యాల భిక్షంరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మండల కార్యదర్శి పోషబోయిన మల్లేశం, సర్పంచ్‌లు గుత్తా నర్సిరెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, పిట్ట కృష్ణారెడ్డి, మెట్టు మహేందర్‌రెడ్డి, ఉప్పు ప్రకాశ్, రేఖ యాదయ్య, ముత్యాల సుజాత, ఎంపీటీసీలు తిమ్మావురం మహేందర్‌రెడ్డి, గొరిగె నర్సింహ, సుధీర్‌బాబు, బడుగు రమేశ్, ఉప సర్పంచ్ పొడిచేటి కిషన్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పోతరాజు సాయి, జాడ సంతోష్, నాయకులు దయాకర్, రాములు, రమేశ్, శంకరయ్య, మీర్జా ఇనాయత్ బేగ్, శ్రీధర్ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలి.. అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

నల్గొండ, ఏప్రిల్ 25:: ఉపాధి హామీ పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన యాదగిరిగుట్ట మండలంలోని బహుపేట గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కూలీలతో మాట్లాడి కూలీ ఎంత వస్తుందని తెలుసుకోవడం జరిగింది. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల మేరకు పనిచేసినట్లైతే పూర్తి వేజ్ (కూలి) పొందవచ్చునని, ప్రతి ఉపాధి హామీ వేజ్ సీకర్ కూడా ఆవిధంగా పనిచేస్తే వారికి పూర్తి వేతనం అందుతుందని సూచించారు.

పని ప్రదేశంలో మస్టర్ రోల్ ప్రకారం కూలీల హాజరు, పని వద్ద సౌకర్యాలను పరిశీలించారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని, ఉపాధి హామీ కూలీ

సమ్మిళిత అభివృద్ధిపై ఆకమ్ ప్రచారంలో భాగంగా, "పశుధన్ జాగృతి అభియాన్"

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:భారత స్వాతంత్ర్య అమృతోత్సవాల్లో భాగంగా, పశుసంవర్ధక డ పాడి పరిశ్రమ విభాగం ఏప్రిల్ 24న "పశుధన్ జాగృతి అభియాన్" అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. సమ్మిళిత అభివృద్ధిపై ప్రచారంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ విభాగానికి చెందిన వివిధ పథకాలు, కార్యక్రమాలపై సమాచారం; ముఖ్యంగా వ్యవస్థాపకత, టీకాలు, ఇతర లబ్దిదారు ఆధారిత పథకాల గురించి శిబిరాలు నిర్వహించడం ద్వారా వివరించింది. సాధారణ సేవ కేంద్రాల నెట్‌వర్క్ ద్వారా ఆకాంక్షిత జిల్లాల్లో 2000 గ్రామ స్థాయి శిబిరాలను నిర్వహించింది. ఈ వర్చువల్ సమావేశానికి సీడీడీ అదనపు కార్యదర్శి వర్ష జోషి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాలకు హాజరైన వారికి పథకాలు, పశు వైద్య సేవల గురించి పూర్తి సమాచారం అందించారు. సీఎస్‌సీ ద్వారా పథకాల పోర్టల్‌లో ఎలా దరఖాస్తు చేయాలో కూడా వివరించారు. దాదాపు ఒక లక్ష మంది రైతులు సాధారణ సేవ కేంద్రాల ద్వారా వర్చువల్ పద్ధతిలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీడీడీ అదనపు కార్యదర్శి వర్ష జోషి రైతులతో మాట్లాడారు. పశు పోషణ, పాడి పరిశ్రమపై వివిధ అంశాల గురించి రైతులకు మంచి అవగాహన కల్పించేలా సూచనలు చేశారు. డీఏహెచ్‌డీకి చెందిన పునరుద్ధరణ పథకాలు కోళ్లు, గొర్రెలు, మేకలు, పందుల పెంపకం, మేత, పశుగ్రాసం రంగాల్లో గ్రామీణ పారిశ్రమల స్థాపనకు, నిరుద్యోగ యువత, పశువుల పెంపకందార్లకు మెరుగైన జీవనోపాధి అవకాశాలను సృష్టించేందుకు సాయపడుతున్నాయి, ఆత్మనిర్భర్ భారత్‌కు మార్గం సుగమం చేస్తున్నాయని ఆమె చెప్పారు.

పశు సంవర్ధక, పాడి పరిశ్రమలో ఆధునిక పద్ధతులు, మెళకువలను రైతులు బాగా అర్థం చేసుకోవడానికి, తద్వారా వారి జీవనోపాధిని మెరుగుపరచడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. పథకాల ప్రభావం, రైతు విజయాలను ప్రెజెంటేషన్లు, వీడియోల సాయంతో వివరించారు.

బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలి : ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ : అభివృద్ధి చెందుతున్న తెలంగాణను నాశనం చేసేందుకు బీజేపీ కుటిల ప్రయత్నాలను చేస్తుందని మెదక్ ఎమ్మెల్యే , బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం మెదక్ లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ప్రతి నిధుల సభలో ఆమె మాట్లాడారు.పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ సీఎం అయ్యాకే తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు.

రైతులకు ఉచిత కరెంట్, రైతు బంధు రైతు బీమా ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ తదితర పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు.

దళితులు ఆర్థిక స్వాలంబన కోసం ప్రభుత్వం దళిత బంధును ప్రవేశ పెట్టిందని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టాలని బీఆర్ఎస్ నాయకులకు పిలుపునిచ్చారు.

కేంద్రం అవలంభిస్తున్న తీరును ప్రశ్నిస్తే కేసులు ఈడీ , ఐటీ పేరుతో దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. కేంద్రం పెట్టే కేసులకు తెలంగాణ బయపడదని ఆమె అన్నారు. నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత వంట గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు విపరీతంగా పెంచారని మండిపడ్డారు. అధానీ, అంబానీలకు దేశ సంపదను దోచి పెడుతూ సామాన్యులపై పెను భారం మోపుతున్నారని పేర్కొన్నారు.

జిల్లా జైలును సందర్శించిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్

నిజామాబాద్, ఏప్రిల్ 25:సారంగాపూర్ లో గల నిజామాబాద్ జిల్లా జైలును రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి నేతృత్వంలోని ఆరుగురు సభ్యులతో కూడిన బృందం మంగళవారం సందర్శించారు. జైలులో అండర్ ట్రయల్ ప్రిజనర్లు, ఖైదీలకు కల్పిస్తున్న వసతి, సదుపాయాలను నిశితంగా పరిశీలించారు. జిల్లా కారాగారంలో అన్ని బ్యారక్ లు తిరుగుతూ, అండర్ ట్రయల్ ముద్దాయిలు, వివిధ కేసుల్లో శిక్షపడిన ఖైదీలను కలిసి జైలులో వారికి అందిస్తున్న భోజనం, ఇతర సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేకంగా మహిళా ముద్దాయిలను ఒక్కొక్కరిని చైర్ పర్సన్ పలుకరిస్తూ, ఏ కేసులో జైలుకు వచ్చారని ఆరా తీశారు. చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని, తప్పు చేసాం అనే పశ్చాత్తాపం ప్రతి ఒక్కరిలో కలగాలన్నారు. జైలు నుండి విడుదలైన అనంతరం సంపూర్ణ పరివర్తన చెంది గౌరవప్రదమైన రీతిలో సాధారణ జీవితం గడపాలని హితవు పలికారు. పలువురు మహిళా ముద్దాయిల వెంట వారి చిన్నారులు కూడా జైలులో ఉండడాన్ని గమనించిన చైర్ పర్సన్, ఐదేళ్లు దాటిన పిల్లలను ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేర్పించేలా కలెక్టర్ ను లిఖితపూర్వకంగా కోరాలని జైలు సూపరింటెండెంట్ ప్రమోద్ కు సూచించారు. జైలు జీవితం గడుపుతున్న వారిలో మానసిక ఆందోళనను దూరం చేస్తూ, వారిలో సత్ప్రవర్తనను పెంపొందించేందుకు వీలుగా యోగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని, సఖీ కేంద్రానికి చెందిన నిపుణుల ద్వారా కౌన్సిలింగ్ జరిపించాలన్నారు. అండర్ ట్రయల్ ముద్దాయిలు, ఖైదీలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, జైలు నిబంధలకు అనుగుణంగా అన్ని వసతి, సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఖైదీల్లో మార్పు వచ్చేందుకు జైలు వాతావరణం దోహదపడాలన్నారు.

ఈ సందర్భంగా జైలులో ఖైదీలు తయారు చేస్తున్న వివిధ వస్తువులను, వారు తయారు చేస్తున్న విధానాన్ని ఎంతో ఆసక్తితో పరిశీలించారు. దీనికై ఖైదీలు, ముద్దాయిలకు అందిస్తున్న వేతనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన స్టేషనరీ సామాగ్రితో పాటు, ఇతర వస్తువులను కూడా సాధ్యమైనంత మేరకు జిల్లా జైలు నుండే కొనుగోలు చేయాలని, దీనివల్ల ఖైదీలకు మరింత ఉపాధి కల్పించినట్లవుతుందని చైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి తన వెంట ఉన్న జిల్లా అధికారులకు సూచించారు. ఖైదీల కోసం వండిన భోజనాన్ని, స్టోర్ రూమ్ లోని సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. జైలు ఆవరణతో పాటు లోపలి భాగం అంతా పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉండడం, నర్సరీని చక్కగా నిర్వహిస్తుండడం పట్ల జైలు సూపరింటెండెంట్ ప్రమోద్, జైలర్లు రాజశేఖర్, ఉపేందర్ రావు, ఇతర సిబ్బందిని చైర్ పర్సన్ అభినందించారు. జిల్లా జైలును సందర్శించిన వారిలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు షాహీన్, రేవతి, సూదం లక్ష్మి, పద్మ, ఈశ్వరీ బాయి, ఉమాదేవి, డైరెక్టర్ శారదలతో పాటు నిజామాబాద్ ఆర్డీఓ రవి, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి సుధారాణి, తదితరులున్నారు.

చెన్నైలో నౌకాశ్రయాలు, జలమార్గాలు, కోస్ట్ డిస్కవరీ క్యాంపస్ కోసం నేషనల్ టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించిన శ్రీ సర్బానంద సోనోవాల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ ఈరోజు తమిళనాడులోని చెన్నైలోని ఐఐటీ ఎంలో నౌకాశ్రయాలు, జలమార్గాలు మరియు తీరాలకు సంబంధించిన నేషనల్ టెక్నాలజీ సెంటర్ డిస్కవరీ క్యాంపస్‌ను ప్రారంభించారు. దేశంలో పటిష్టమైన సముద్ర అభివృద్ధి పరిశ్రమను నిర్మించాలనే అంతిమ లక్ష్యాన్ని సాధించే దిశగా పరిష్కారాలను చూపుతూ సముద్ర రంగం కోసం పరిశోధన, అభివృద్ధిని ప్రారంభించడం ఈ కేంద్రం లక్ష్యం. ఈ అత్యాధునిక కేంద్రం సముద్ర సాంకేతిక రంగంలో పురోగతిని నిర్ధారిస్తుంది, అలాగే 2047 నాటికి ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతను సాధించే దిశగా ఓడరేవు, కార్యకలాపాలలో ఆధునికీకరణ ఎ అప్‌గ్రేడేషన్ అవకాశాలను నిర్ధారిస్తుంది.

నేషనల్ టెక్నాలజీ సెంటర్ ఫర్ పోర్ట్స్, వాటర్‌వేస్, కోస్ట్స్ అన్ని విభాగాలలో పోర్ట్, కోస్టల్, వాటర్‌వేస్ సెక్టార్ కోసం పరిశోధన, కన్సల్టెన్సీ స్వభావం కలిగిన 2డి, 3డి పరిశోధనలను చేపట్టడానికి ప్రపంచ స్థాయి సామర్థ్యాలను కలిగి ఉంది. సముద్రం మోడలింగ్, తీర, నదీముఖ ప్రవాహాలను నిర్ణయించడం, అవక్షేప రవాణా, మార్ఫోడైనమిక్స్, నావిగేషన్, డ్రెడ్జింగ్, సిల్టేషన్ అంచనా, పోర్ట్, కోస్టల్ ఇంజనీరింగ్‌లో కన్సల్టెన్సీ - నిర్మాణాలు మరియు బ్రేక్‌వాటర్‌ల రూపకల్పన, స్వయంప్రతిపత్త ప్లాట్‌ఫారమ్‌లు, వాహనాలు, మోడలింగ్ ఆఫ్ ఫ్లో, హాల్ ఇంటరాక్షన్, మల్టిపుల్ హాల్‌ల హైడ్రోడైనమిక్స్, ఓడరేవు సౌకర్యాలతో కూడిన ఓషన్ పునరుత్పాదక శక్తి వంటివి భారతదేశంలోని సముద్ర రంగం సామర్థ్యాన్ని ఆప్టిమైజ్ చేయడానికి ఎన్నిసిపిడబ్ల్యూసీ ఇప్పటికే దోహదపడిన కొన్ని రంగాలు.

చెన్నై నదుపాయంలో 5 అత్యాధునిక ల్యాబ్‌లు ఉన్నాయి, ఇవి ఆత్మనిర్భర్ భారత్ దృష్టికి అనుగుణంగా సముద్ర తీర పరిష్కారాల రూపకల్పన, అభివృద్ధి, అనుకరణ, విశ్లేషణ, ఉత్పత్తి, ప్రతి అంశాన్ని కవర్ చేస్తాయి. నిర్దిష్ట డొమైన్‌లోని ఇతర అంతర్జాతీయ ల్యాబ్‌లతో పోల్చితే ఇక్కడ రూపొందిన ప్రయోగశాలలు అత్యుత్తమమైనవి.

ఈ సందర్భంగా శ్రీ సోనోవాల్ మాట్లాడుతూ, "సముద్ర రంగం వృద్ధికి వీలుగా సాంకేతిక పరిష్కారాల పరిశోధన, అభివృద్ధికి అంకితమైన ఈ అత్యాధునిక కేంద్రం ప్రారంభోత్సవంతో, భారతదేశాన్ని ఆత్మనిర్భర్ దేశంగా మార్చాలి అన్న మన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతను సాధించడానికి మరింత దగ్గరవుతున్నాము. దేశ నిర్మాణంలో సముద్ర రంగ పాత్ర అత్యున్నతమైనది. మన పనితీరును మెరుగు పరచుకోవడానికి ప్రయాణాన్ని కొనసాగిస్తున్నందున, ఈ విషయంలో ఇటువంటి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయి.

మన సుసంపన్నమైన, ప్రతిభావంతులైన ఇంజనీర్లు, శాస్త్రవేత్తల సమూహం సముద్ర రంగం డైనమిక్ సవాళ్లను ఎదుర్కోగలిగే అత్యాధునిక పరిష్కారాలను అందిస్తుందని మేము నమ్ముతున్నాము. లాజిస్టిక్స్ ఉద్యమం బహుళ మోడల్ వ్యవస్థను అభివృద్ధి చేయడం ద్వారా, పీఎం జాతీయ గతి శక్తి ద్వారా లాజిస్టిక్స్ రంగాన్ని సమర్థవంతంగా ఇంకా భర్తు తగ్గించే దిశగా మార్చాలనే ప్రధాన మంత్రి మోడీ దృష్టి ఈ కేంద్రం ప్రారంభంతో అద్భుతమైన స్థితికి చేరుకుంది. సాగరమాల కార్యక్రమం ప్రస్తుత వ్యవస్థలో ఆధునిక, ప్రపంచ స్థాయి ఓడరేవులుగా మారడానికి, భారతదేశ వృద్ధికి శక్తినిచ్చేలా పరివర్తన తీసుకురావడానికి రూపొందించారు.

మారిటైమ్ స్టార్ట్-అప్‌లకు మద్దతుగా మరిన్ని ప్రపంచ స్థాయి ల్యాబ్ సౌకర్యాలు, ఇన్నోవేషన్ హబ్‌లను చేర్చడానికి ఈ సదుపాయాన్ని విస్తరింపజేస్తామని కూడా కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. . దీనదయాళ్ పోర్ట్, జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్, పరాదీప్ పోర్ట్, చెన్నై పోర్ట్, కామరాజర్ పోర్ట్, ఎూఅ పోర్ట్, న్యూ మంగళూరు పోర్ట్, విశాఖపట్నం ఓడరేవు వంటి ప్రధాన ఓడరేవులు ఇన్స్టిట్యూట్ ఏర్పాటుకు ఉదారంగా సహకరించాయి. ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా కూడా ముఖ్యమైన సహకారాన్ని అందించింది. ఎస్ఎంపి కోల్‌కతా, మోర్ముగావ్ పోర్ట్, కొచ్చిన్ పోర్ట్‌లు కూడా ప్రధాన కేస్ స్టడీ సెంటర్‌లను అందించడం ద్వారా ఈ కార్యాచరణలో భాగస్వామ్యం కలిగి ఉన్నాయి.

ఈ సాంకేతిక కేంద్రం... పరిశోధన వ్యయాన్ని కూడా భారీగా తగ్గిస్తుంది. నౌకాశ్రయం, సముద్ర రంగంలో పని కోసం ఖర్చు, సమయం ఆదా అవుతుంది. ఈ కేంద్రం శాస్త్రీయ మద్దతు ద్వారా పరిశ్రమలో ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలను అందిస్తుంది. స్థానిక, ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో సముద్ర రవాణాలో అనువర్తిత పరిశోధన, సాంకేతిక బదిలీని అందిస్తుంది.

భారతదేశ ఆర్థిక వ్యవస్థకు మద్దతుగా ఓడరేవు ఆధారిత అభివృద్ధిని మెరుగుపరచడానికి, తీరప్రాంతాలను అభివృద్ధి చేయడానికి, భారతదేశ ఓడరేవుల రంగాన్ని ఆధునీకరించడానికి సాగరమాల కార్యక్రమం వ్యూహాత్మక, కస్టమర్-ఆధారిత ప్రాజెక్ట్. సాగరమాల కింద గత ఎనిమిది సంవత్సరాలలో లోతట్టు ప్రాంతాలలో క్లిష్టమైన ఆర్థిక కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడానికి, పెరుగుతున్న వాణిజ్య పరిమాణం అవసరాలను తీర్చడానికి, మెరుగైన సామర్థ్యాల ద్వారా లాజిస్టిక్స్ వ్యయాన్ని తగ్గించడానికి, ఓడరేవుల మొత్తం కార్యాచరణ వ్యయాలను తగ్గించడంలో, నౌకల టర్న్‌అరౌండ్ సమయాన్ని తగ్గించడంలో, సామర్థ్యం, నిర్గమాంశను పెంచడంలో సహాయపడింది.

సాగరమాల పథకం కింద, ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ రాష్ట్రాలు, యుటిలలో రూ.10,900 కోట్లు పాక్షికంగా 171 ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందిస్తోంది. 171 ప్రాజెక్టుల్లో రూ. 2,900 కోట్లు విలువైన 48 ప్రాజెక్టులు పూర్తయ్యాయి. రూ. 8,000 కోట్లు విలువైన 123 ప్రాజెక్టులు అమలు, అభివృద్ధి వివిధ దశలలో ఉన్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.2500 కోట్లు విలువైన 37 ప్రాజెక్ట్‌లు సాగరమాల పథకం కింద ఈ మంత్రిత్వ శాఖ మంజూరు చేసింది. కార్యకలాపాలలో ప్రైవేట్ రంగం నుండి సామర్థ్యాన్ని ఉపయోగించుకునేందుకు, రూ. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) పద్ధతిలో మేజర్ పోర్టులలో 40,200 కోట్ల విలువైన 52 ప్రాజెక్టులు పూర్తయ్యాయి. ఇంకా, విలువ రూ. 49,500 కోట్లు 84 ప్రాజెక్టుల అమలు, అభివృద్ధి వివిధ దశలలో ఉన్నాయి. పైన పేర్కొన్న వాటికి అదనంగా, సాగర్‌మాల డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ రూ. 530 కోట్లతో ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో 4 ప్రాజెక్టులు పూర్తయ్యాయి.

సాగరమాల కార్యక్రమం కింద ప్రభుత్వం ప్రాజెక్టులను చేపట్టడానికి ప్రోత్సాహాన్ని అందించింది, దీని ఫలితంగా కార్గోను భూ-ఆధారిత రవాణా నుండి తీరప్రాంత, లోతట్టు జలమార్గాల విధానంలో స్థిరంగా, పర్యావరణానికి అనుకూలమైనదిగా మార్చవచ్చు. ఈ చర్యల కారణంగా గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఓడరేవుల వద్ద నిర్వహించే తీరప్రాంత సరుకు రవాణా మొత్తం 16% పెరిగింది.

ఈ ప్రయత్నాల ఫలితంగా పోర్ట్‌లలో నిర్వహించబడే మొత్తం కార్గో గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2022-23 ఆర్థిక సంవత్సరంలో 8.6% వృద్ధిని నమోదు చేసింది. ఇది భారతదేశంలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి అంచనా వేసిన 440 బిలియన్ డాలర్ల సరుకుల ఎగుమతిని సాధించడంలో దోహదపడింది.

ప్రారంభోత్సవం సందర్భంగా, ఇండియన్ మారిటైమ్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ శ్రీమతి మాలిని వి శంకర్, చెన్నై పోర్ట్ అథారిటీ చైర్‌పర్సన్ శ్రీ సునీల్ పలివాల్, న్యూ మంగళూరు పోర్ట్ అథారిటీ చైర్‌పర్సన్ డాక్టర్ వెంకట రమణ అక్కరాజు, ఐఐటిఎమ్ డైరెక్టర్ శ్రీ ప్రొఫెసర్ వి.కామకోటి, ప్రొఫెసర్ కె. మురళి, డీన్ (ఫ్యాకల్టీ) ఓషన్ ఇంజనీరింగ్ విభాగం; ఓషన్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ ఎస్. నల్లయరసు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకి రు.40 వేల ఆర్థిక సాయం

బీసీ యువజన విభాగం జనగాం జిల్లా అధ్యక్షులు హరీష్ ముదిరాజ్ డిమాండ్

జనగామ ఏప్రిల్25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: అకాల వర్షాల వల్ల జనగామ జిల్లాలోని గ్రామాల్లో చేతికి వచ్చిన వంటలు నష్టపోవాల్సి వచ్చింది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బృందాలను పిలిపించి ఎన్యూమరేషన్ చేయించి నష్టపోయిన రైతులకు ఎకరాకి 40 వేల రూపాయల ఆర్థిక సాయం ఇవ్వాలని బీసీ సంక్షేమ యువజన విభాగం జనగాం జిల్లా అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజ్ డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం రైతులను ఆదుకునే విషయం లో నిర్లక్ష్యం వహించడాన్ని ఆయన తప్పుబట్టారు. అదేవిధంగా కల్లాల్లో ఉన్న వరి ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని తెలిపారు. గత మార్చ్ లో కూడా కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల నష్టపరిహారం ఇస్తానన్న ప్రభుత్వం ఇంతవరకు ఇవ్వక పోవడాన్ని శోచనీయ మన్నారు. వెంటనే నష్టపోయిన రైతులకు ఎకరాకి 40 వేల రూపాయల ఆర్థిక సాయం ప్రకటించాలని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విదాల ఆదుకోవాలని, వ్యవసాయ అధికారులు జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి పంట నష్టం అంచనా వేయాలని కోరుచున్నాము. నష్టపోయిన ప్రతి రైతుకు పంట నష్టపరిహారం వచ్చేవరకు అండగా ఉంటామనిఈ సందర్భంగా రైతులకు పండుగ హరీష్ ముదిరాజ్ బరోసానిచ్చారు.

BRSను ఏ శక్తి ఆపలేదు.. మంత్రి పువ్వాడ

ఖమ్మం, ఏప్రిల్ 25: (నేటినిజం ప్రతినిధి): రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అజేయ విజయాన్ని సొంతం చేసుకొని మూడోసారి సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అధికారంలోకి రావటాన్ని ఏ శక్తి ఆపలేదని, అందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి విజయాన్ని సాధించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పార్టీ శ్రేణులు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఖమ్మం నియోజకవర్గ పార్టీ ప్రతినిధుల సమావేశంలో మంత్రి పువ్వాడ మాట్లాడారు. కేసీఆర్ నాయకత్వంలో 9 ఏండ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, తద్వారా రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి రావాలనే పట్టుదలతో గులాబీ నేతలు కృషి చేయలని సూచించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని మళ్ళీ గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని, మూడోసారి గెలిపించి మళ్ళీ సీఎం కేసీఆర్ ను ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు, రజక సంఘం రాష్ట్ర నాయకులు రెగళ్ళ కొండల అధ్వర్యంలో పలువురు మంత్రి పువ్వాడ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

రఘునాథపాలెం మండలం వెపకుంట్ల గ్రామం నుండి సీపీఐ ఎంఎల్ పార్టీ నుండి శీలం మల్లయ్య అధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు ప్రజలకు వివరించాలని సూచించారు. బీజేపీయేతర పాలిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను ఎక్కడికక్కడ వివరించాలన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీలను కేంద్రం తన స్వార్థ రాజకీయాల కోసం ఎలా వాడుకుంటున్నదో ప్రజలకు చెప్పాలని హితబోధ చేశారు. ఈ సమావేశంలో ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, జిల్లా బీఆర్ఎస్ నాయకులు ఆర్ జేసీ కృష్ణ, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, నగర బీఆర్ఎస్ అధ్యక్షులు పగడాల నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ దోరేపల్లి శ్వేత, రఘునాథపాలెం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వీరు నాయక్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్, కార్పొరేటర్లు బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో ప్రతినిధులు పాల్గొన్నారు.

పారదర్శక ఓటరు జాబితాకు సహకరించాలి..!

-ఓటరు జాబితాలో తొలగించిన ఓటర్ల వివరాలను మరోసారి పునః పరిశీలించాలి.

-బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకుని వివరాలు అందించాలి.

-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.

సంగారెడ్డి, ఏప్రిల్ 25 (నేటి నిజం ప్రతినిధి) జిల్లాలో పారదర్శక ఓటరు జాబితాకు పొలిటికల్ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ కోరారు.

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ శరత్ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి గుర్తింపు పొందిన వివిధ పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో నమోదు కావాలన్నారు. జనవరి 5, 2023 నాటికి రూపొందించిన ఓటరు జాబితాలను రాజకీయ పార్టీల ప్రతినిధులు పరిశీలించాలని సూచించారు.

జిల్లాలోని 5 నియోజకవర్గాలలో ఓటర్ జాబితా నుండి మొత్తం 47,908 మందిని తొలగించడం జరిగిందన్నారు. అందులో 11,206 మంది చనిపోయిన వారు కాగా, 2,986 మంది షిఫ్ట్ అయిన వారిని,33,716 మంది రిపీటెడ్ ఓటర్లుగా గుర్తించి తొలగించడం జరిగిందని తెలిపారు.

భారత ఎన్నికల కమిషన్ సూచనల మేరకు తొలగించిన ఓటర్ల వివరాలను మరోమారు పరిశీలించి ధ్రువీకరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అట్టి విషయంలో పొలిటికల్ పార్టీల ప్రతినిధులు బిఎల్ఓ లకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.

జిల్లాలో 11,268 మంది ఓటర్ల పుట్టిన తేదీ. 01.01.1900 గా ఉందని, ఆయా ఓటర్లను భౌతికంగా పరిశీలించడంలో బి ఎల్ వో లు, బి ఎల్ ఓ సూపర్వైజర్లకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని సూచించారు.

అర్హులైన ఏ ఒక్కరూ ఓటర్ జాబితా నుంచి తప్పిపోకూడదని అన్నారు. షిఫ్ట్ అయిన వారికి రెండు పోలింగ్ బూతులలో నమోదైన ఓటర్లుకు నోటీసులు ఇచ్చి తొలగించడం జరుగుతుందన్నారు.

కొత్త నిబంధనల మేరకు ప్రతి మూడు నెలలకోసారి ఓటర్ జాబితా మాడిఫికేషన్ అవుతుందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో వంద శాతం బిఎల్ఓ లను నియామకం చేయడం జరిగిందన్నారు.అన్ని రాజకీయ పార్టీలు ప్రతి బూత్ కు బూత్ లెవెల్ ఏజెంట్ ను నియమించుకుని వివరాలు అందించాలని కోరారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారులు, ఎలక్షన్ విభాగపు సూపరిండెంట్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ జండా ఆవిష్కరణ

కామారెడ్డి జిల్లా 25 ఏప్రిల్ (నేటి నిజం ప్రతినిధి):ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి ఆదేశానుసారం ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్న గారి పిలుపు మేరకు ఈరోజు కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 47వ వార్డులో స్థానిక కౌన్సిలర్ గెరిగంటి స్వప్న లక్ష్మీనారాయణ అధ్వర్యంలో ఈరోజు ఃఖీా పార్టీ కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో పార్టీ జెండా గద్దె పైన ఃఖీా పార్టీ జెండాను ఆవిష్కరించారు.

ఇట్టి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో వార్డు ఃఖీా పార్టీ అధ్యక్షులు తాటిపల్లి కుబేరం కుంబాల ప్రభాకర్ యాదవ్, బొడ్డు కుమార స్వామి, కాకర్ల రవి, చెన్నం స్వామి, బొడ్డు శ్రావణ్, జగదీష్, చింతల శ్రీనివాస్, యూనుస్, లింబయ్య, గంగాధర్, బొడ్డు గంగయ్య, బట్టు నర్సింలు, సునుగురి మల్లేశం, అర్కల చంద్రయ్య, బలురాం, కాకర్ల వేంకటి, పాండు, రాజేశ్వర్, బట్టు రాజు, గొల్ల పోచయ్య, ఈశ్వర్, రాజేశ్వర్, శ్రీరాం, మరియు వార్డు పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు

కామారెడ్డి జిల్లా రీజినల్ పాస్టర్స్ అసోసియేషన్ సమావేశం

కామారెడ్డి పట్టణం, 22 ఏప్రిల్ 23 (నేటి నిజం ప్రతినిధి)క్రైస్తవుల

వైఎస్ సునీతారెడ్డి పొలిటికల్ ఎంట్రీ..

-'సునీతమ్మ గారికి స్వాగతం.. సుస్వాగతం' అంటూ టీడీపీ పేరిట పోస్టర్లు

అమరావతి ఏప్రిల్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):తెలుగు రాష్ట్రాల్లో ప్రకంపనలు రేపిన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు సీబీఐ విచారణ కీలక దశలో ఉంది. వీలైనంత త్వరగానే కేసును కొలిక్కి తీసుకురావాలని సీబీఐ చేయల్సిన ప్రయత్నాలన్నీ చేస్తోంది. ఇప్పటికే దూకుడు పెంచిన సీబీఐ అధికారులు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డిని అరెస్ట్ చేసింది. ఆ తర్వాత కీలక పరిణామాలే చోటుచేసుకుంటున్నాయి. మరోవైపు.. అవినాష్ ముందస్తు బెయిల్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు నిలిపివేసింది. దీంతో ఇక అవినాష్‌కు దారులన్నీ మూసుకుపోయానని త్వరలోనే సీబీఐ ఆయన్ను అరెస్ట్ చేస్తుందని వార్తలు గుప్పుమంటున్నాయి. తన తండ్రిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సునీతారెడ్డి అలుపెరగని పోటీ చేస్తున్నారు. ఇప్పటికే అవినాష్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ.. సుప్రీంకోర్టును ఆశ్రయించగా న్యాయస్థానం ఆమెకు అనుకూలంగానే తీర్పునిచ్చింది. దీంతో ఆమె పోరాటం ఫలించిందని వివేకా అభిమానులు చెప్పుకుంటున్నారు. సరిగ్గా ఇదే టైమ్‌లో కడప జిల్లాలోని ప్రొద్దుటూరు పట్టణంలో వైఎస్ సునీతారెడ్డి పేరిట పోస్టర్లు వెలిశాయి. 'రాజకీయ రంగప్రవేశం చేయనున్న డాక్టర్. వైఎస్ సునీతమ్మ గారికి స్వాగతం.. సుస్వాగతం' అంటూ టీడీపీ పేరిట పోస్టర్లు బయటికొచ్చాయి. ప్రస్తుతం ఈ పోస్టర్లు ఏపీలో తెగ చర్చనీయాంశం అవ్వగా.. సోషల్ మీడియాలో మాత్రం ఓ రేంజ్‌లో వైరల్ అవుతున్నాయి.

అసలు ఈ పోస్టర్లలో నిజమెంత..? దీనిపై వైసీపీ ఏమంటోంది..? అన్న విషయానికి వస్తే ... వైఎస్ సునీతారెడ్డి పొలిటికల్ ఎంట్రీ ఇవ్వబోతున్నారని చాలా రోజులుగానే వార్తలు వస్తున్నాయి. ఆ మధ్య ఏపీ ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కూడా సునీత టీడీపీలో చేరబోతున్నారని కామెంట్స్ చేశారు. అంతేకాదు టీడీపీ అధినేత చంద్రబాబుతో కూడా సునీత టచ్‌లో ఉన్నారని కూడా సజ్జల ఆరోపించారు. అప్పట్లో ఈ వ్యవహారం పెద్ద హాట్ టాపిక్కే అయ్యింది. ఇప్పుడు ఏకంగా టీడీపీలో చేరబోతున్నారంటూ సునీత పేరిట పోస్టర్లు రావడంతో ఏపీ రాజకీయాల్లో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. పైగా.. ఈ పోస్టర్‌లో చంద్రబాబు, నారా లోకేష్, అచ్చెన్నాయుడు, శ్రీనివాసరెడ్డి, బీటెక్ రవి ఫొటోలు ఉన్నాయి. పోస్టర్‌లో సునీత ఫొటో పెద్దగా ఉండగా.. ఓ వైపు వివేకా మరోవైపు భర్త రాజశేఖర్ రెడ్డి ఫొటోలు ఉన్నాయి. ఈ పోస్టర్లు ప్రొద్దుటూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో సోమవారం రాత్రికి రాత్రే వెలిశాయి. ఈ పోస్టర్లు ఎవరు అతికించారనే విషయం తెలియట్లేదు కానీ.. ఈ వ్యవహారం అటు వైసీపీ.. ఇటు టీడీపీలో మాత్రం పెద్ద చర్చకే దారితీసింది. ఈ పోస్టర్లను కాస్త నిశితంగా గమనిస్తే.. ఇదంతా ఉద్దేశపూర్వకంగానే చేస్తున్నారని మాత్రం స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు. టీడీపీ వాళ్లు ఈ పోస్టర్లు వేస్తే అధికారికంగా చెప్పుకుంటారు కానీ ఇలా రాత్రికి రాత్రే ఎవరు చేయించారనేది ఇప్పుడు సస్పెన్స్‌గా మారింది. ఈ పోస్టర్ల వ్యవహారంపై ప్రొద్దుటూరు టీడీపీ ఇంచార్జ్‌గా ప్రవీణ్ స్పందించారు. సునీతా పేరిట వెలిసిన పోస్టర్లకు తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకే ఇలా వైసీపీ నాయకులు ప్రొద్దుటూరును ఎంచుకున్నారని ప్రవీణ్ మండిపడ్డారు. వివేకా హత్య కేసు కీలక దశలో ఉండగా.. దాన్ని డైవర్ట్ చేసేందుకే సునీతారెడ్డి రాజకీయ ప్రవేశమంటూ పోస్టర్లు వైసీపీ నేతలే చేయించారని ఆయన చెప్పుకొచ్చారు. అసలు ఈ పోస్టర్ల వ్యవహారం వెనుక ఎవరున్నారో గుర్తించి పోలీసులు వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మొత్తానికి చూస్తే.. ఈ పోస్టర్లపై టీడీపీ రియాక్ట్ అయ్యింది కానీ.. వైసీపీ నుంచి కానీ.. మరీ ముఖ్యంగా టీడీపీ నేతలు చిన్నపాటి ఆరోపణలు చేసినా వెంటనే రియాక్టయ్యే ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నుంచి కానీ కనీస స్పందన రాకపోవడం గమనార్హం. ఇక సునీతారెడ్డి నుంచి ఈ పోస్టర్ల వ్యవహారంపై ఎలాంటి రియాక్షన్ వస్తుందో.. ఆమె ఏమేం మాట్లాడుతారో వేచి చూడాల్సిందే మరి.

చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశం..!!

సంగారెడ్డి, ఏప్రిల్ 25, (నేటినిజం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల పిఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్లీనరీ సమావేశాల్లో భాగంగా సంగారెడ్డిలో జరిగిన ప్లీనరీ సమావేశానికి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన చింతా ప్రభాకర్, పలు తీర్మానాలను ఏకగ్రీవంగా సభలో ప్రవేశపెట్టారు. ఈ నేపథ్యంలో బీసీ సంక్షేమం, పల్లె ప్రగతి-పట్టణ ప్రగతి, గిరిజన సంక్షేమం మైనార్టీ వెల్ఫేర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని కార్పొరేటీకరించుట ఆపాలి, దళిత సంక్షేమం, వ్యవసాయం రైతు సంక్షేమం, మహిళా శ్రేయస్సు, విద్య ఉద్యోగం, సామాజిక భద్రత, కేంద్రంలో ఉన్న బిజెపి మోడీ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో డిసిసిబి ఉపాధ్యక్షులు పట్నం మాణిక్యం, సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ బి విజయలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ లతా విజేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు పి మనోహర్ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ చిలువేరి ప్రభాకర్, కొండాపూర్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మ్యకం విట్టల్, సదాశివపేట మండల్ మాజీ యువత అధ్యక్షులు నరేష్ గౌడ్, కంది మండల్ జడ్పిటిసి కొండల్ రెడ్డి, పి లక్ష్మారెడ్డి, రుక్ముద్దీన్, అరిఫోద్దీన్, చింత గోపాల్, వీరేశం, కోడూరి అంజయ్య, నసీర్, విజయేందర్ రెడ్డి, జీవీ శ్రీనివాస్, ముస్తఫా, ప్రభు గౌడ్ చిదురుప్ప, గోపాల్ రెడ్డి, మోహన్ సింగ్, పవన్ నాయక్, మోతి నాయక్, హాకీమ్, రషీద్, సాబేర్, సోహెల్, అక్బర్ హుస్సేన్, ఖాజా ఖాన్, బైండ్ల అశోక్, శ్రీకాంత్, నందకిషోర్, శేఖర్, అశ్విన్ కుమార్, కానిని శ్రీకాంత్, ప్రేమానందం, నర్సింలు, కాసాల బుచ్చిరెడ్డి, గిర్మాపూర్ మల్లేశం, బుచ్చిరెడ్డి మునిదేవుని పల్లి, చీల మల్లన్న, మోహన్ రెడ్డి, కే సరళ శంకరి లతా, జీవి వీణ, అల్లం లలిత శారద జలంధర్, వాజిద్, పరశురాం నాయక్, రాజేందర్ నాయక్, మీ మనోజ్ రెడ్డి, పాండురంగం, శ్రీకాంత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ప్రభు, భాస్కర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, పట్లోళ్ల నరహరి రెడ్డి, సత్యనారాయణ యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అన్నంపెట్టే రైతన్న నేడు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటు నష్టాలకు గురౌతున్నారు

మెదక్, ఏప్రిల్ 25: (నేటినిజం ప్రతినిధి):అన్నంపెట్టే రైతన్న నేడు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటు నష్టాలకు గురుతున్నారని, వారి రక్షణ కోసం కొన్ని ప్రత్యేక చట్టాలున్నాయని వాటిపట్ల అవగాహన కల్పిస్తూ , సమస్యలకు పరిష్కారం చూపాలనే లక్ష్యంతో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ లను ప్రారంభిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ అధ్యక్షురాలు లక్ష్మి శారద అన్నారు . మంగళవారం కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి లోని రైతు వేదిక లో మంగళవారం కొల్చారం మండలం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రం న్యాయ విజ్ఞాన సదస్సును ఆమె ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికి ప్రజలలో పోలీసులన్నా, కోర్టులన్నా భయమని, కోర్టు గుమ్మం ఎక్కితే ఏదో తప్పు చేసినట్లు, పరువు నష్టం క్రింద భావిస్తూ ముందుకు రావడం లేదని అన్నారు. న్యాయం కోసం కోర్టుకు వచ్చే వారు తక్కువవుతున్నార ని, అందవలసిన వారికీ న్యాయం అందడంలేదని ఉద్దేశ్యంతో న్యాయ స్థానాలు ఉన్న దగ్గర న్యాయ సేవాధికార సంస్థలు స్థాపించి, ఉచితంగా న్యాయ సేవలు అందించడం జరుగుతున్నదని అన్నారు. ఈ సంస్థ న్యాయ సేవలు పొందలేకపోతున్న వివిధ రంగాల గురించి అలోచించి దేశంలోనే మొదటి సారిగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలో కొన్ని గ్రామాలను ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా లీగల్ ఎయిడ్ క్లినిక్ లు ఏర్పాటు చేస్తున్నదని అన్నారు. ఈ క్లినిక్ ప్రతి రోజు ఉదయం 10 నుండి 12 గంటల వరకు నిర్వహింపబడతాయని, రైతుల సమస్యలను సావధానంగా విని ఏ శాఖల అధికారుల ద్వారా సమస్య పరిష్కారమవుతుందో తెలుసుకొని ఆ అధికారుల ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. రైతుల సమస్యలు ప్రత్యేకమైనవని, భూమి దగ్గర నుంచి భూ సరిహద్దులు, పంట రుణాలు, నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా వంటి అనేక రకాలైన సమస్యలు వివిధ శాఖలతో ముడిపడి ఉంటాయని, ఏ సమస్యకు ఎవరి దగ్గరకెళ్ళాలి, ఎలా దరఖాస్తూ లేదా ఫిర్యాదు చేయాలో ఈ అగ్రి క్లినిక్ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందజేస్తామని అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఇచ్చే అవార్డు కోర్టు డిక్రీ లాంటిదని, అది ఖచ్చితంగా అమలు పరచవలసినదేనని అన్నారు. కాబట్టి రైతులు ఏ సమస్య వచ్చిన క్లినిక్ లో ఉండే న్యాయవాదులను సంప్రదించి న్యాయ సలహాలు పొంది పరిష్కార మార్గాలతో ప్రశాంత జీవితం పొందవలసినదిగా సూచించారు. విద్యార్థులకు కూడా చట్టాలు, న్యాయం పట్ల అవగాహన కలిగించుటకు జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా పాఠశాల కళాశాలలో లీగల్ లిటరసీ క్యాంపులు నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు.సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ సెక్రటరీ జితేందర్ మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా ఆరు రకాలుగా న్యాయ సేవలు అందిస్తున్నామని అన్నారు. రైతుల కోసం ప్రత్యేకంగా అగ్రిల్ లీల్ క్లినిక్ లు ఏర్పాటు చేసి వివిధ శాఖల ద్వారా రైతు సమస్యల పరిష్కారాకిని కృషి చేస్తున్నామని, జిల్లాలోని రైతులు ఈ వేదికను చక్కగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జూనియర్ సివిల్ జడ్జి రీటా లాల్ చంద్ మాట్లాడుతూ నాసిరకం విత్తనాలు, ఎరువుల వాడకం వల్ల పంట నష్టపోయిన, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన మరే ఇతర కారణాల వల్ల సమస్యలెదురైనా అగ్రి లీగల్ క్లినిక్ ను సంప్రదించి న్యాయ సహాయం పొందవలసినదిగా సూచించారు. జిల్లా వ్యవసాయాధికారి ఆశా కుమారి మాట్లాడుతూ చట్టం, న్యాయం వళ్ళ మనమందరం సురక్షితంగా ఉన్నామని అన్నారు. నేడు న్యాయ సేవ సంస్థ ద్వారా చట్టం మనముందుకు వచ్చిందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, వ్యవసాయశాఖ పరంగా అగ్రి లీగల్ క్లినిక్ లకు అన్ని విధాలా సహకారమందిస్తామన్నారుఈ కార్యక్రమంలో న్యాయ సేవ సంస్థ సభ్యులు కరుణాకర్, వ్యవసాయ శాఖా ఏ డి రాజ్ నారాయణ్, కొల్చారం తహశీల్దార్ చంద్రశేఖర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాకుమాను జ్యోతీని ఘనంగా సన్మానించిన విశ్వజనని ఫౌండేషన్

నర్సారావుపేట్ ఏప్రిల్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);హేల్ టాటా మణీ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి సంస్థ ఫౌండర్ చైర్మన్ కాకుమాను జ్యోతీని విశ్వజనని ఫౌండేషన్ ఘనంగా సన్మానించింది.నర్సారావు పేటలో జరిగిన కార్యక్రమం లో విశ్వజనని ఫౌండేషన్ చర్మెన్ బొగ్గారపు బ్రమ్మానందం,టివి,సినీనటుడు రాజేంద్ర,సిని నటి పూర్ణిమ చేతులమీదుగా కాకుమాను జ్యోతీ జ్ఞాపికను అందుకున్నారు.ఈ సందర్భంగా విశ్వజనని ఫౌండేషన్ చర్మెన్ బ్రమ్మానందం మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో మహిళలు ఎందులోనూ తీసిపోరని జ్యోతీ నిరుపించారని అన్నారు.

శ్రీ చైతన్య విద్యాసంస్థల ఉపాధ్యాయుల ఓరియెంటేషన్ ప్రోగ్రామ్

కరీంనగర్, ఏప్రిల్ 25: (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ పట్టణంలోని స్థానిక విద్య అరణ్యపురి లోని శ్రీ చైతన్య పాఠశాల ఐపీఎల్ బ్రాంచ్ లో శ్రీ చైతన్య సంస్థ సెంట్రల్ ఆఫీస్ లోని రిసోర్స్ పర్సన్స్ చేత వివిధ శాఖలలో పని చేస్తున్న సుమారు 5వూ మంది ఉపాధ్యాయులకు మంగళవారం ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య , డిజిఎం లక్ష్మణ రావు, రీజినల్ ఇంచార్జి ముద్రకోలా రాజు, కో ఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, ప్రైమరీ కో- ఆర్డినేటర్, ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, ఐపీఎల్ ఇంచార్జి శ్రీకాంత్ రెడ్డి, సీ - బ్యాచ్ ఇంచార్జి మధుకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల రీజినల్ ఇంచార్జి ముద్రకోలా రాజు మాట్లాడుతూ 2023 - 24 విద్య సంవత్సరంలో విద్యార్థిని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ అనేది చాలా ముఖ్యమని అన్నారు. జి ఎం నాగేంద్ర, చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ విద్య, డిజిఎం లక్ష్మణ్ రావు ఈ ప్రోగ్రామ్ ని అందించడం జరిగిందని, ఇందులో భాగంగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రతి ఒక్కరికి ప్రతి సబ్జెక్టు మీద పూర్తి అవగాహనా ఇస్తూ , విద్య భోదన పద్ధతులని అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 24వ తేదీ నుండి ఏప్రిల్ 29 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి పర్యటన

ఖమ్మం, ఏప్రిల్ 25: (నేటి నిజం ప్రతినిధి): ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బుధవారం పర్యటించ నున్నారు. పర్యటనలో భాగంగా ముదిగొండ, ఖమ్మం, పాల్వంచ,లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం,కల్లూరు మండలాల్లోని పలు గ్రామాలను సందర్శిస్తారు.పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారు.పలు శుభకార్యక్రమాలనూ పాల్గొంటారు.ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్‌పై బదిలీ వేటు.. భూవివాదం కేసులో జోక్యమే కారణం

వరంగల్, ఏప్రిల్ 25:: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భూ వివాదం కేసులో చట్ట విరుద్ధంగా నడుచుకొన్న పోలీస్ ఇన్‌స్పెక్టర్ పై వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ సీరియస్ గా స్పందించారు. భూ వివాదం కేసులో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇంటికి వెళ్లి అతిగా వ్యవహరించినట్లుగా క్షేత్ర స్థాయి విచారణలో తెలియడంతో ఆ అధికారిని వరంగల్ పోలీస్ కమిషనరేట్ వేకన్సీ రిజర్వుకు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

భూ వివాదం కేసులో హసన్ పర్తి ఇన్‌స్పెక్టర్ నరేందర్ ఒక వ్యక్తిని బెదిరించినట్లుగా ఆరోపణలు రావడంతో క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన అధికారులు, ఆ ఆరోపణలు వాస్తవమని తేలడంతో సదరు అధికారిపై ఇవ్వాల (మంగళవారం) బదిలీ వేటు వేశారు. హసన్ పర్తి ఇన్‌స్పెక్టర్ నరేందర్ ను వీఆర్ కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులిచ్చారు. ఎలాంటి కేసులైన చట్ట పరిది లోనే చేయాలని, అందుకు విరుద్ధంగా నడుచుకోవడంను సహించబోమని సీపీ రంగనాథ్ పోలీసు అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు.

రేపు ఏపీ ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల

అమరావతి, ఏప్రిల్ 25: రేపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల కానున్నాయి. బుధవారం సాయంత్రం 5 గంటలకు ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఫలితాలను వెల్లడించనున్నారు. ఏపీలో మొత్తం 10,03,990 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. వారిలో 4,84,197 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులు కాగా, 5,19,793 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,489 కేంద్రాల్లో పరీక్షలు జరిగాయి.కాగా, ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు మార్చి 15న, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి 16న ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 3న ప్రథమ సంవత్సరం పరీక్షలు, ఏప్రిల్ 4న ద్వితీయ సంవత్సరం పరీక్షలు ముగిశాయి.

అన్నంపెట్టే రైతన్న నేడు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు

మెదక్, ఏప్రిల్ 25: (నేటినిజం ప్రతినిధి):అన్నంపెట్టే రైతన్న నేడు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని , వారి రక్షణ కోసం కొన్ని ప్రత్యేక చట్టాలున్నాయని వాటిపట్ల అవగాహన కల్పిస్తూ , సమస్యలకు పరిష్కారం చూపాలనే లక్ష్యంతో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ లను ప్రారంభిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ అధ్యక్షురాలు లక్ష్మి శారద అన్నారు . మంగళవారం కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి లోని రైతు వేదిక లో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రం న్యాయ విజ్ఞాన సదస్సును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికి ప్రజలలో పోలీసులన్నా, కోర్టులన్నా భయమని, కోర్టు గుమ్మం ఎక్కితే ఏదో తప్పు చేసినట్లు, పరువు నష్టం క్రింద భావిస్తూ ముందుకు రావడం లేదని అన్నారు. న్యాయం కోసం కోర్టుకు వచ్చే వారు తక్కువవుతున్నార ని, అందవలసిన వారికీ న్యాయం అందడంలేదని ఉద్దేశ్యంతో న్యాయ స్థానాలు ఉన్న దగ్గర న్యాయ సేవాధికార సంస్థలు స్థాపించి, ఉచితంగా న్యాయ సేవలు అందించడం జరుగుతున్నదని అన్నారు. ఈ సంస్థ న్యాయ సేవలు పొందలేకపోతున్న వివిధ రంగాల గురించి అలోచించి దేశంలోనే మొదటి సారిగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలో కొన్ని గ్రామాలను ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా లీగల్ ఎయిడ్ క్లినిక్ లు ఏర్పాటు చేస్తున్నదని అన్నారు. ఈ క్లినిక్ ప్రతి రోజు ఉదయం 10 నుండి 12 గంటల వరకు నిర్వహింపబడతాయని, రైతుల సమస్యలను సావధానంగా విని ఏ శాఖల అధికారుల ద్వారా సమస్య పరిష్కారమవుతుందో తెలుసుకొని ఆ అధికారుల ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. రైతుల సమస్యలు ప్రత్యేకమైనవని, భూమి దగ్గర నుంచి భూ సరిహద్దులు, పంట రుణాలు, నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా వంటి అనేక రకాలైన సమస్యలు వివిధ శాఖలతో ముడిపడి ఉంటాయని, ఏ సమస్యకు ఎవరి దగ్గరకెళ్ళాలి, ఎలా దరఖాస్తూ లేదా ఫిర్యాదు చేయాలో ఈ అగ్రి క్లినిక్ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందజేస్తామని అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఇచ్చే అవార్డు కోర్టు డిక్రీ లాంటిదని, అది ఖచ్చితంగా అమలు పరచవలసినదేనని అన్నారు. కాబట్టి రైతులు ఏ సమస్య వచ్చిన క్లినిక్ లో ఉండే న్యాయవాదులను సంప్రదించి న్యాయ సలహాలు పొంది పరిష్కార మార్గాలతో ప్రశాంత జీవితం పొందవలసినదిగా సూచించారు. విద్యార్థులకు కూడా చట్టాలు, న్యాయం పట్ల అవగాహన కలిగించుటకు జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా పాఠశాల కళాశాలలో లీగల్ లిటరసీ క్యాంపులు నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు.సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ సెక్రటరీ జితేందర్ మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా ఆరు రకాలుగా న్యాయ సేవలు అందిస్తున్నామని అన్నారు. రైతుల కోసం ప్రత్యేకంగా అగ్రిల్ లీల్ క్లినిక్ లు ఏర్పాటు చేసి వివిధ శాఖల ద్వారా రైతు సమస్యల పరిష్కారాకిని కృషి చేస్తున్నామని, జిల్లాలోని రైతులు ఈ వేదికను చక్కగా సద్వినియోగం చేసుకోవాలని, వ్యవసాయశాఖ పరంగా అగ్రి లీగల్ క్లినిక్ లకు అన్ని విధాలా సహకారమందిస్తామన్నారుఈ కార్యక్రమంలో న్యాయ సేవ సంస్థ సభ్యులు కరుణాకర్, వ్యవసాయ శాఖా ఏ డి రాజ్ నారాయణ్, కొల్చారం తహశీల్దార్ చంద్రశేఖర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏ కుటుంబాన్ని పరామర్శించిన పరికపల్లి

ఖమ్మం, ఏప్రిల్ 25: (నేటినిజం ప్రతినిధి): కొనిజర్లమండలం పెద్దమునగాల గ్రామానికి చెందిన వీఆర్ఏ షేక్ మహబూబి గుండెపోటుతో మృతి చెందింది.ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించిన పెద్దమునగాల గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్,ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వీఆర్ఏగా ఆమె గ్రామానికి చేసిన సేవలు ఎన్నో మరువలేమని అందరినీ కుటుంబ సభ్యులవలే పలకరించేది.అకస్మాత్తుగా మృతి చెందడం చాలా బాధాకరమని ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ వాళ్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో మరికంటి ఎల్లయ్య,తలారి చందు,సోలా శ్రీను, దాసరి వీరబాబు,పల్లెకంటి నరేష్,ఉపేందర్, పిట్టల కృష్ణ,కవిధ కృష్ణ,దాడే శ్రీనివాసరావుతదితరులు పాల్గొన్నారు.

సిఈ ఐ ఆర్ సహకారంతో పోయిన సెల్ ఫోన్లు రికవరీ చేసి భాదితులకు అందజేత జిల్లా ఎస్పీ రమణ కుమార్

సంగారెడ్డి, ఏప్రిల్ 25: (నేటినిజం ప్రతినిధి):ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖా ఆధ్వర్యంలో ప్రవేశపెట్టన సిఈ ఐ ఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) ఎంతగానో ఉపయోగకరంగా ఉందని, ఈ వెబ్ సైట్ లో లాగిన్ అయి రెక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్/స్టోలెన్ మొబైల్ చేయడం ద్వారా ఆ మొబైల్ పని చేయదని, ఎలాంటి సిమ్ వేసిన వెంటనే అలర్ట్ రావడం జరుగుతుందని తద్వారా పోయిన మొబైల్ గుర్తించడం సులబమౌతుందన్నారు.

అందుకొరకు ఎవరైతే మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నారో వారు మొదటగా అదే నెంబర్ తో కొత్త సిమ్ తీసుకొని, మీ సేవలో మొబైల్ లాస్ట్ అప్లికేషన్ చేసుకోవాలి. తదుపరి లిలిలి.ఇవతితీ.ణనీల.తిని వెబ్ సైట్ లో లాగిన్ అయి, అందులో రెక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్/స్టోలెన్ మొబైల్ లింక్ క్లిక్ చేసి, పోయిన చరవాణి లోని నెంబర్ (ఓ టీ పి కోసం), ఐఎంఇఐ నంబర్లు, కంపెనీ పేరు, మోడల్, కొన్న బిల్లు మరియు మీ సేవ అప్లికేషన్ నెంబర్ మరియు సర్టిఫికేట్ అప్లోడ్ చేసి, మొబైల్ ఏ రోజు ఎక్కడ పో

చీమలపాడు బాధితులకు సర్కార్ ఆపన్నహస్తం.. మృతులకు రూ.10 లక్షలు.. క్షతగాత్రులకు రూ.2.50 లక్షల సరహారం

ఖమ్మం, ఏప్రిల్ 25: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం చీమలపాడు గ్రామంలో ఈ నెల 12న జరిగిన గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటన మృతులకు, గాయ పడిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆపన్నహస్తం అందించింది. నలుగురు మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున, గాయపడిన ఐదుగురికి రూ.2.50 లక్షల చొప్పున మంగళవారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అందజేశారు.

కలెక్టరేట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వర రావు, వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, ఎమ్మెల్సీ తాతా మధు, జిల్లా కలెక్టర్ వీపీ గౌతం, సింగరేణి మండల ఎంపీపీ మాలోత్ శకుంతల, చీమల పాడు సర్పంచ్ మాలోత్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు. చీమలపాడు ఘటన బాధాకరం అని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ ఘటనలో మరణించిన నలుగురి కుటుంబాలు, గాయపడిన ఐదుగురి కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందన్నారు.

బాధిత కుటుంబాలను పువ్వాడ పరామర్శించి ఓదార్చారు. ఘటన జరిగిన రెండు వారాల్లోనే బాధిత కుటుంబాలను ఆదుకోవాలన్న సంకల్పంతో సర్కార్ వారికి నష్ట పరిహారం అందజేసిందన్నారు.

ప్రమాదం జరిగినప్పటి నుంచి బాధితుల సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం నిత్యం దృష్టి సారించిందని పువ్వాడ అజయ్ కుమార్ చెప్పారు.

పమాదంలో గాయపడిన రోజు నుంచి వారికి నరైన చికిత్స అందించడానికి తీసుకుంటున్న చర్యలను సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నిత్యం పర్యవేక్షిస్తున్నారని, ఆ కుటుంబాలకు తోడుగా ఉన్నారని పువ్వాడ పేర్కొన్నారు.

ఈ దుర్ఘటన బాధితులకు నష్ట పరిహారం ఇవ్వడంతోపాటు మృతుల కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని హామీ ఇస్తున్నట్లు పువ్వాడ ప్రకటించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు తగిన ఆదేశాలు జారీ చేశామన్నారు.

అంగ వికలాంగులైన వారికి కృత్రిమ అవయవాలు అందజేసి, వారి కుటుంబాల జీవనోపాధికి తగు చర్యలు తీసుకుంటామని పువ్వాడ చెప్పారు.

మృతులు, గాయపడిన వారి పిల్లలకు వారు కోరుకున్న చోట రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యను అందిస్తామని, అందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చామని పువ్వాడ తెలిపారు.

ఈ నెల 12న చీమలపాడులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా పార్టీ కార్యకర్తలు బాణాసంచా కాలుస్తుండగా, నిప్పు రవ్వ ఒక గుడిసెపై పడటంతో నిప్పంటుకున్న సంగతి తెలిసిందే. ఆ ఇంటిలో గ్యాస్ సిలిండర్ పేలడంతో నలుగురు వ్యక్తులు మరణించగా, ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి.

మృతి చెందిన బానోత్ జ్యోతి లి/నీ రమేష్, దర్మసోత్ సరోజ, లి/నీ లక్ష్మణ్, అజ్మీరా లలిత లి/నీ మంగు, సందీప్ కుటుంబాలకు మంత్రి పువ్వాడ రూ.10 లక్షల చెక్ అందజేశారు. తీవ్రంగా గాయపడ్డ నారాటి వెంకన్న, తేజవత్ భాస్కర్, అంగొత్ కుమార్, దేవా నవీన్, కనగాల శ్రీనివాస్ కుటుంబాలకు రూ.2.50లక్షల చెక్కులను అందజేశారు.

మద్యం కుంభకోణం కేసులో సిసోడియాపై సీబీఐ చార్జిషీటు దాఖలు

న్యూ ఢిల్లీ ఏప్రిల్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: ఎక్సైజ్ పాలసీ కుంభకోణం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాపై సీబీఐ మంగళవారంనాడు చార్జిషీటు దాఖలు చేసింది. సిసోడియా పేరును చార్జిషీటులో చేర్చడం ఇదే మొదటిసారి. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో సీబీఐ ఈ అనుబంధ చార్జిషీటు దాఖలు చేసింది. ఇందులో సిసోడియా పేరుతో పాటు, ఇదే కేసులో విచారణ ఎదుర్కొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాజీ ఆడిటర్ బుచ్చిబాబు గోరంట్ల పేరును కూడా చేర్చింది. వీరితో పాటు అర్జున్ పాండే, అమన్‌దీప్ ధాల్ పేర్లు కూడా ఉన్నాయి.సీబీఐ, ఈడీ నమోదు చేసిన అవినీతి, మనీలాండరింగ్ కేసులో మనీష్ సిసోడియా జ్యూడిషియల్ కస్టడీని ఏప్రిల్ 17న ప్రత్యేక కోర్టు పొడిగించింది. చార్జిషీటులో ఉన్న అంశాలపై మే 15న రౌస్ అవెన్యూ కోర్టు ముందు వాదనలు కొనసాగుతాయి. కాగా, ఆటో ఇమ్యూన్ డిజార్డర్ కారణంగా మనీష్ సిసోడియా భార్య సీమ సిసోడియా మంగళవారంనాడు ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. ఇంద్రప్రస్థ అపోలో ఆసుపత్రిలో ఆమె చేరినట్టు కుటుంబ వర్గాలు తెలిపాయి. ఆటో ఇమ్యూన్ డిజార్డర్ కారణంగా ఊపిరితిత్తుల సమస్య తలెత్తిందని, దీంతో ఆమె ఆసుపత్రిలో చేరారని ఆ వర్గాలు వెల్లడించాయి. ఈ వ్యాధి కారణంగా మెదడు క్రమంగా శరీర నియంత్రణను కోల్పోతుందని, ప్రస్తుతం ఆమె ఒంటరిగానే ఉంటున్నారని, కుమారుడు విదేశాల్లో విద్యాభ్యాసం చేస్తున్నారని ఇటీవల కేజ్రీవాల్ సీమ సిసోడియా ఆరోగ్య పరిస్థితిపై చెప్పారు.

రైతన్నలకు నష్టపరిహారం చెల్లించాలి

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 25: (నేటినిజం ప్రతినిధి): రైతులు ఆరు గాలం కష్టపడి పండించిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతన్నలు ఆవేదనకు గురవుతున్నారని పంట నష్టపోయిన రైతన్నలకు ప్రభుత్వం సత్వరమే స్పందించి పంట నష్టపరిహారం రైతులకు చెల్లించాలని రాజన్న సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడ రూరల్ మండలం వట్టెంలో, నూకలమర్రి, ఎదురుగట్ల గ్రామాలలో నిన్నటి రోజు కురిసిన వడగండ్ల వర్షం వల్ల ధ్వంసమైన వరి పంటను మామిడి తోటలను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ నూటికి నూరు శాతం వరి పంట పూర్తిగా దెబ్బతింది అనేక వందల ఎకరాలు నష్టపోయిన వరి పంట రైతుకు ఎకరాకు 25 వేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ మామిడి తోటకు ఉద్యాన వన శాఖ ద్వారా వారికి కూడా నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రధానంగా ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చిన సమయంలో ఇలా జరగడం రైతుకు అనేక తీవ్ర నష్టం తీసుకొచ్చింది వడగండ్ల వాన వల్ల గత మూడు రోజులుగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇదేవిధంగా వర్షాలు పడుతున్నాయి. ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ కలెక్టర్ గారిని పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని అడిషనల్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడం వల్ల గత 15 రోజుల క్రితమే వడ్ల కోత కోసి కేంద్రాలకు తీసుకొస్తున్న తరుణంలో ఇంకా కొనుగోలు చేయకపోవడం వల్ల వర్షాల వల్ల వారి ధాన్యం తడిచిపోతుంది వెంటనే యుద్ధ ప్రాతిపదికగా వడ్ల కొనుగోలు చేయాలి తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలి, లిక్కర్ ఇసుక లారీలను వడ్ల కొనుగోలు కేంద్రాలకు తరలించండి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ గారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్, నాయకులు సంఘ స్వామి యాదవ్, సోయినేని కరుణాకర్, తదితరులు ఉన్నారు.

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్

-ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

- బిఆర్ఎస్ ఆవిర్భావ సభలో చెన్నమనేని రమేష్ బాబు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 25: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కష్టపడి కొట్లాడి సాధించుకున్న తెలంగాణను సీఎం కేసీఆర్ నేతృత్వంలో దేశంలోనే అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలతో ముందంజలో ఉన్నదని వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే చెన్నమినేని డాక్టర్ రమేష్ బాబు అన్నారు. మంగళవారం టిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టిఆర్ఎస్ ప్లీనరీ సమావేశాన్ని వేములవాడ పట్టణంలోని మహారాజ ఫంక్షన్ హాల్లో బి ఆర్ ఎస్ పార్టీ ప్లీనరీ లో పార్టీ జెండా ఎగరవేసి అనంతరం నిర్వహించిన ప్లీనరీలో ముఖ్య అతిథులుగా వేములవాడ ఎమ్మెల్యే డాక్టర్ సిహెచ్ రమేష్ బాబు, పార్టీ జిల్లా ఇన్చార్జ్ బసవరాజు సారయ్య హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా మన రాష్ట్రంలో ఆసరా పింఛన్లు ప్రతినెల రూ 2 వేల చొప్పున ప్రభుత్వం వారి ఖాతాల్లో జమ చేస్తుందని తెలిపారుదేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు పథకం ప్రవేశపెట్టి రైతులకు రెండు పంటలకు సాగు కోసం పదివేల చొప్పున రూపాయలు రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. పేదలకు దేశంలోనే ఏ రాష్ట్రం అందించని విధంగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆడబిడ్డ కట్నంగా ఒక లక్ష 16 వేల రూపాయలను ఆడపిల్ల తల్లిదండ్రులకు అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కులమత బేధం లేకుండా అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుంది అన్నారు. అనంతరం పలు తీర్మానాలను టిఆర్ఎస్ నాయకులు ప్రవేశపెట్టగా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ న్యా కొండ అరుణ రాఘవరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ లోక బాపురెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థ పు మాధవి రాజు, మండలాల ఎంపీపీలు జడ్పిటిసిలు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పట్టణ, రూరల్ అర్బన్ పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా బీఆరెస్ జెండా కార్యక్రమం

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 25: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ మున్సిపల్ విలీన గ్రామంలోని శాత్రాజుపల్లి ఒకటవ వార్డు, రెండవ వార్డులో మంగళవారం బీఆరెస్ జెండా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు నల్ల సతీశ్ రెడ్డి, గుడిసే అనిల్ కుమార్ లు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బీఆరెస్ సీనియర్ నాయకులు ఎండీ సలీం, ఎస్సీ మానిటరింగ్ కమిటీ సభ్యులు మెట్ట దేవానంద్, నాయకులు రాజేశం, పురుషోత్తం, సాగర్, సంతోష్ రెడ్డి, బుచ్చిబాబు, అనుబంధ సంఘాల ఆధ్యక్షులు, యువజన సంఘాల ఆధ్యాక్షులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పలు గ్రామాలలో ఘనంగా అంగన్వాడి వార్షికోత్సవ వేడుకలు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 25: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ మండలంలింగంపల్లి, హనుమాజీపేట, బొల్లారం గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో మంగళవారం అంగన్వాడి సూపర్వైజర్ నిర్మల దేవి, ఆయా అంగన్ వాడీ టీచర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ దందా అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే ప్రీస్కూల్ విద్యా కార్యక్రమాల పిల్లల చేత ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా శిశు సంక్షేమ శాఖ అదిటకారి లక్ష్మీరాజం విచ్చేసి, ప్రీస్కూల్ విద్య బోధన ,వాటి ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు వివరించారు. వేములవాడ ఏసీడీపీవో సుచరిత మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్ విద్యకు, అంగన్వాడీ విద్యకు గల తేడాను వివరించారు అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లలకు పోషణతో పాటు శారీరకంగా, మానసికంగా అభివృద్ధికి పునాది చెందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంకె విజయ, శ్రీనివాస్, ఉపసర్పంచ్ జంక్యమదు, వార్డు సభ్యులు అంజిబాబు, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రాజ్ కుమార్, అంగన్వాడి టీచర్లు వాణిశ్రీ, జూలీ, అమృత, భారతి, ఆయాలు, ఆశ వర్కర్లు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీ రామానుజాచార్యుల జయంతి సందర్భం గా ఆయన కునివాళులు అర్పించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:శ్రీ రామానుజాచార్యుల జయంతి సందర్భంగా ఆయన కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు.

"శ్రీ రామానుజాచార్యుల జయంతి నాడు ఆయన కు ప్రణమిల్లుతున్నాను. ఆయన ప్రకాశవంతమైన ఆలోచనలు లక్షలాది మంది కి శక్తి ని, జ్ఞానాన్ని ఇస్తూనే ఉంటాయి. ఆయన ఎల్లప్పుడు మన సాంస్కృతిక మూలాల గురించి గర్వపడుతూ ఉండేవారు; ఆధునిక, సామరస్య పూర్వకమైన సమాజాన్ని నిర్మించడానికి కూడా ఆయన కృషి చేశారు."అద్వైత వేదాంత స్థాపకుడు, భారతీయ సంస్కృతి పునరుజ్జీవనానికి ఆద్యుడైన జగద్గురు ఆదిశంకరాచార్య గారి కి ఆయన జయంతి సందర్భంగా శతకోటి వందనాలు. ఆయన ఆధ్యాత్మిక సందేశాల లో 'ఏక్ భారత -శ్రేష్ఠ్ భారత్' స్ఫూర్తి పొందుపరిచారు,

పోలీసు కుటుంబాలకు చెక్కులు అందజేత: జిల్లాఎస్పీ

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్25 (నేటినిజం ప్రతినిధి):కొత్తగూడెం 2వపట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఏఎస్సై కె.శ్రీనివాస రావు కుటుంబానికి 1లక్ష చేయూత నగదును కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ అనారోగ్య కారణంతో పి.నరసింహారావు కుటుంబానికి భద్రతా ఎక్స్‌గ్రేషియా నగదు4లక్షల రూపాయల నగదును చెక్కుల రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారులు,సిబ్బంది ఎప్పటికప్పుడు తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ సత్యవతి,జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు,జూనియర్ అసిస్టెంట్ మధు తదితరులు పాల్గొన్నారు.

ఫోటోనిక్స్ మెటామెటీరియల్స్‌లోని సరిహద్దులపై ఇండో-ఫ్రెంచ్ కాన్ఫరెన్స్

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ నిపుణులు పరిశోధకులను ఒకే చోటుకు

హైదరాబాద్, ఏప్రిల్ 25: మహీంద్రా యూనివర్శిటీ యొక్క ఎకోల్ సెంట్రల్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ (ఇండియా) ఎకోల్ సెంట్రల్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ (ఫ్రాన్స్) మూడు రోజుల తెలివైన స్ఫూర్తిదాయకమైన చర్చల తర్వాత ఫోటోనిక్స్ మరియు మెటామెటీరియల్స్-2023 లో ఫ్రాంటియర్‌లపై ఇండో-ఫ్రెంచ్ కాన్ఫరెన్స్‌ను విజయవంతంగా ముగించాయి. మహీంద్రా విశ్వవిద్యాలయంలో జరిగిన ఈ కాన్ఫరెన్స్‌లో ప్రముఖ విద్యావేత్తలు, పరిశ్రమల నిపుణులు, యువ శాస్త్రవేత్తలు ఔత్సాహిక విద్యార్థులతో సహా భారతదేశం మరియు ప్రపంచవ్యాప్తంగా 100+ మంది హాజరైన వారిని ఒకచోట చేర్చారు. నిపుణులు పరిశోధకులకు ఫోటోనిక్స్ మెటామెటీరియల్స్ రంగాలలో వారి వినూత్న సహకారాలు సవాళ్లను పంచుకోవడానికి ఒక వేదికను అందించింది, ఈ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ రంగంలో ఆవిష్కరణలను ప్రేరేపించే అంతిమ లక్ష్యం. ఈ కార్యక్రమంలో ఆప్టిక్స్, ఫోటోనిక్స్, టెరాహెర్ట్జ్ హై-స్పీడ్ కమ్యూనికేషన్స్‌పై 11 ప్లీనరీ చర్చలు అనేక సమాంతర సెషన్‌లు జరిగాయి, ఇవి సంబంధిత రంగాలలో అత్యాధునిక పరిశోధన ఆవిష్కరణలపై దృష్టి సారించారు. వర్ధమాన పరిశోధక విద్యార్థులు తమ పనిని పోస్టర్ ప్రెజెంటేషన్‌లలో ప్రదర్శించే అవకాశం కూడా లభించింది, దీని ద్వారా వారు తమ పరిశోధనలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ నిపుణులతో పంచుకోవడానికి వీలు కల్పించారు. మహీంద్రా విశ్వవిద్యాలయంలోని ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ , ప్రొఫెసర్ దిబాకర్ రాయ్ చౌదరి జీవితంలోని అన్ని అంశాలను ప్రభావితం చేయగల భవిష్యత్తు సాంకేతికతలను రూపొందించడంలో సంభావ్యతతో ఫోటోనిక్స్ ఆధారిత తదుపరి తరం ఆవిష్కరణలను బహిర్గతం చేయడానికి అనుమతించింది" అని అన్నారు. యూకేలోని సౌతాంప్టన్ యూనివర్శిటీలోని ఆప్టోఎలక్ట్రానిక్స్ రీసెర్చ్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ నికోలాయ్ జెలుదేవ్ ప్రకారం, సింగపూర్‌లోని నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్శిటీకి చెందిన సెంటర్ ఫర్ డిస్ప్లివ్ ఫోటోనిక్ టెక్నాలజీస్ డైరెక్టర్, చాలా ఆకర్షణీయమైన ప్రదేశంలో సంపూర్ణంగా నిర్వహించబడిన అంతర్జాతీయ సమావేశం. మహీంద్రా విశ్వవిద్యాలయం. ఇది భారతదేశం, జూం, యూరప్, సింగపూర్ మరియు ఆస్ట్రేలియా నుండి ఫోటోనిక్స్ మెటామెటీరియల్స్‌లో ప్రముఖ పరిశోధకులను ఆకర్షించింది. "ఈ కార్యక్రమం భారతదేశం, ఫ్రాన్స్ అనేక ఇతర దేశాల శాస్త్రవేత్తలకు ఒక సన్నిహిత నేపథ్యంలో ఆలోచనలను మార్చిడి చేసుకోవడానికి కొత్త సంబంధాలను ఏర్పరచుకోవడానికి ఒక గొప్ప అవకాశము అని వక్తలు అన్నారు.

అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరుపున ఆదుకుంటాం

--ఎమ్మెల్యే రమేష్ బాబు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 25: (నేటినిజం ప్రతినిధి): : వేములవాడ రూరల్ మండలంలోని ఎదురుగట్ల, నమిలిగుండుపల్లిలలో ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు మంగళవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. అనంతరం ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ గత 4సంవత్సరాలుగా ఎల్లంపల్లి నీళ్ల ద్వారా, రైతుబంధు, రైతుభీమ ద్వారా, ఇప్పుడు ఇప్పుడే కుదుటపడుతున్న రైతుకు ఈ అకాల వర్షం తీవ్రనష్టం కలిగించిందన్నారు. రైతులకు ఇది ఒక గొడ్డలి పెట్టుగా పంట నష్టం అనేకంటే పంట ధ్వంసం అనే తీరుగా నష్టం జరిగిందని అన్నారు. రైతులు అదైర్య పడవద్దని మన ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, నష్టపోయిన రైతులను ఆదుకుంటామని బరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హనుమాండ్లు, జెడ్పిటిసి యేష వాణి-తిరుపతి, పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల రవి, సర్పంచ్లు, ఎంపిటిసీలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గాయపడ్డ బాధితులకు డాక్టర్ గోలి మోహన్ పరామర్శ

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 25: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఈదురు గాలుల వల్ల భవనంపై నుండి పడి కాళ్ళు, చేతులు విరిగిన పిట్టల అజయ్ ని, గోడ కూలి తలకు గాయమైన మూడపల్లి గ్రామానికి చెందిన వట్టిమల్ల వజ్రవ్వలను డాక్టర్ గోలి మోహన్ మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వేములవాడ తలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నన వారిని పరామర్శించి, మనో ధైర్యాన్ని ఇచ్చారు. అనంతరం డాక్టర్ ను కలిసి వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అకాల వర్షాలతో జాగ్రత్తగా ఉండాలని, వీలైనంత తొందరగా ఇంటికి చేరాలని సూచించారు. అవసరం ఉంటే తప్ప బయటకు వెళ్లకూడదని సూచించారు. నిరుపేద కుటుంబాలైన పిట్టల అజయ్, వట్టిమల్ల వజ్రవ్వ కు ప్రభుత్వం తమ వంతు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఐజేయు నూతన కార్యవర్గ సభ్యులకు ఆత్మీయ సత్కారం

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 25: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని ప్రెస్ క్లబ్ నందు ఐజేయూ నూతన కార్యవర్గసభ్యులకు వేములవాడనృత్యకళానికేతన్ సేవా సంస్థ, జిల్లా సాంస్కృతికకళాసంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం ఆత్మీయ సత్కార కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నూగురి మహేష్, ఉపాధ్యక్షులు తాళ్లపెల్లి ప్రశాంత్, సంయుక్త కార్యదర్శి దూలం సంపత్, కోశాధికారి మద్దిరాల నరేష్, కార్యవర్గ సభ్యులు మ్యాన శ్రీనివాస్, హబీం పాషా, తాటికొండ పవన్ కుమార్ నామాల శ్రీనివాస్, రేగుల సాయి బాబా, ఉల్లెందుల మల్లేశం, గుడిసె కిషన్ లను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు యెల్ల పోశెట్టి మాట్లాడుతూ పాత్రికేయులను సత్కరించడం చాలా సంతోషదాయకం అన్నారు.

ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండి కళాకారుల సమస్యలను పరిష్కరించే దిశగా పాత్రికేయ మిత్రులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ ఆత్మీయ సత్కార కార్యక్రమానికి కళాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు యెల్ల పోశెట్టి

నమాఖ్య గౌరవాధ్యక్షులు బొడ్డురాములు, వేములవాడ నృత్య కళానికేతన్ సేవాసంస్థ గౌరవాధ్యక్షులు సోమినేని బాలు, ప్రధానకార్యదర్శి వారాల దేవయ్య, సేవాసంస్థ అధ్యక్షులు మానువాడ లక్ష్మీనారాయణ, ప్రధానకార్యదర్శి వెంపటి సంతోష్ కుమార్, సాంస్కృతికకార్యదర్శి గుమ్మడి రాజేశంగౌడ్, ప్రచార కార్యదర్శి తౌట్ సాయి కృష్ణ, కార్యవర్గసభ్యులు అన్నారపు హరీష్, గరిగంటి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.